


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 103 | శనివారం 6 - 12 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 103 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 6 SATURDAY DECEMBER 2025 PAGES : 8 Rs :2-00

# పండుగలా మెగా పీటీఎం.. విద్యార్థులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు

- పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ప్రారంభం
- ప్రభుత్వ పాఠశాలల్లో క్లిక్కర్ విధానానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం
- విద్యార్థులు, తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించిన సీఎం, మంత్రి లోకేశ్
- విద్యార్థుల ప్రదర్శనలు, నైపుణ్యాలను అభినందించిన ముఖ్యమంత్రి




అమరావతి: పార్వతీపురం మన్యం జిల్లా భామిని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన 'మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (పీటీఎం)' పండుగ వాతావరణంలో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం రెండు కీలక కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌తో కలిసి ఆయన 'గ్యారంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్)', 'క్లిక్కర్' విధానాలకు శ్రీకారం చుట్టారు.

**విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో నేరుగా సంభాషించారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ యాప్ పనితీరును మంత్రి లోకేశ్ సీఎంకు వివరించారు. ఈ యాప్ ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, వారి ప్రోగ్రెస్ రిపోర్టులను చంద్రబాబు పరిశీలించారు. అనంతరం తరగతి గదిలో వీడియో ప్రదర్శించి 'క్లిక్కర్' విధానం ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని అంచనా వేశారు. ఈ విధానం కోసం 2,300 వీడియోలు సిద్ధం చేసినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు.కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పాఠశాలలోని స్పోర్ట్స్ రూమ్, స్కిల్ అండ్ లెర్నింగ్, స్టెమ్ ల్యాబ్‌లను సందర్శించి విద్యార్థుల ఆవిష్కరణలను, ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించి, పాఠశాల పనితీరు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.

**నైతిక విలువలు, పరిసరాల పరిశుభ్రత, ఆత్మరక్షణపై ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు**

మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.బాబురావు పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం 6వ తరగతి విద్యార్థి కేదార్ సాయి నైతిక విలువలను పద్యాల రూపంలో చెప్పడం ఆకట్టుకుంది. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల్య వివాహాలపై ఇంటర్ సెకండియర్ విద్యార్థిని సీహెచ్ శోభారాణి ప్రసంగం అందరినీ ఆలోచింపజేసింది. అనంతరం బాలికల ఆత్మరక్షణను వివరిస్తూ 6 నుంచి 12వ తరగతి విద్యార్థినులు బేసిక్ సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ను పదర్శించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ రాష్ట్ర కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, భామిని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.బాబూరావు, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ వానపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

**అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి**



**నూజివీడు:**

రాష్ట్ర గ ృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్వయంగా నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం:10 గంటల నుండి 6 గంటల వరకూ అర్జీలు స్వీకరించారు.నేడు ప్రజా దరాేర్ కు అధికంగా .రెవిన్యూ అర్జీలు రాగా వాటిని క్షుణ?ంగా పరిశీలించిన మంత్రివర్యులు, అధికారులు. కొన్నింటిని తక్షణమే పరిష్కరించగా మరికొన్ని త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చిన అధికారులు.ప్రతి గురువారం మరియు శుక్రవారం రోజుల్లో రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారధి మండలాల పర్యటనలో ఆయా ప్రాంతాల్లో స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను స్వీకరించి తక్షణ పరిస్కారానికి శ్రీకారం చుట్టారు.నేడు ప్రజా దరాేర్ కు అధికంగా ల్యాండ్, ఫించన్లు, ఇళ్ల స్థలాల,రెవెన్యూ, మరియు రోడ్ల సమస్యలు అధికారుల ద ృష్టికి రాగా సాదరంగా స్వీకరించి పరిస్కార మార్గాలు చేపట్టిన మంత్రివర్యులు అధికారుల పట్ల అర్జీదారులు తమ క ృతజ్ఞతను వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను తెలియజేసి తక్షణ పరిస్కారం పొందడానికి మంచి వేదిక అన్నారు. నియోజకవర్గము లో ల్యాండ్, క్రైమ్,అభివ ృద్ధి, సంక్షేమ పథకాలు అందడంలో జాప్యం, ఇతర సమస్యలను తెలియజేసి తక్షణ పరిస్కారం పొందగలరని మంత్రి తెలిపారు. కొన్ని కొన్ని సమస్యలు తక్షణమే పరిష్కరించి మరికొన్ని దీరెకాలిక సమస్యల పరిష్కారానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి నాయకులందరూ సహకరించాలని మంత్రి కోరారు. కూటమి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలసి పనిచేసి ప్రజా సమస్యలు తీర్చాలని మంత్రి కోరారు. ఈ ప్రజాదరాేర్ కార్యక్రమం క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ తెలియజేయి వలసిన బాధ్యత కూటమి నాయకులందరి పై ఉందన్నారు. కూటమి నాయకులు బాధ్యతతో పని చేసి ప్రజలకు మేలు చేయాలని కోరారు. కొన్ని సమస్యలు సంబంధిత అధికారులతో చర్చించి శాశ్వతపరిస్కారానికి కృషి చేస్తానని మంత్రి అన్నారు. ప్రజాదర్బార్ వచ్చిన పిర్యాదులన్ని అత్యంత పారదర్శంగా బాధ్యతతో పరిష్కరిస్తామని మంత్రి పేర్కొన్నారు.కావున నియోజకవర్గంలోని ప్రజలందరూ తమ సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా మంత్రివర్యుల ద ృష్టికీ తీసుకువచ్చి శాశ్వతంగా పరిష్కరించుకోవాలని మనవి.ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు మున్సిపల్ కమిషనర్ పీరయ్య, నూజివీడు మండల తహశీల్దార్ భద్రు, ఆగిరపల్లి తహసీల్దార్ ప్రసాద్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఒక్కోసారి ఉపాధ్యాయులను చూస్తే నాకు బాధేస్తుంది: పవన్ కల్యాణ్



అమరావతి: "ఉపాధ్యాయులను చూస్తే ఒక్కోసారి నాకు బాధేస్తుంది. ఇంట్లో ఇద్దరు బిడ్డలుంటేనే, వారిని స్కూలుకు పంపితే కాసేపు ప్రశాంతంగా ఉంటుందని తల్లిదండ్రులు అనుకుంటారు. అలాంటిది, ఒకే గదిలో అంతమంది పిల్లల అల్లరిని భరిస్తూ, వారిని క్రమశిక్షణలో పెడుతూ పాఠాలు చెప్పాలంటే ఉపాధ్యాయులు ఎంత అలసిపోతారో ఆలోచించండి" అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విద్యార్థులు తమ గురువుల కష్టాన్ని అర్థం చేసుకోవాలని, వారి పట్ల గౌరవంగా మెలగాలని సూచించారు.పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్ (ఆత్మీయ సమావేశం)లో పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఉపాధ్యాయులు కొన్నిసార్లు విసుక్కుంటారు, అవసరమైతే చిన్న దెబ్బ వేస్తారు. మనం వారి చేత దెబ్బ కొట్టించుకోకుండా వినయంగా ఉంటే, వాళ్ళకి సగం బరువు తగ్గించినవాళ్లం అవుతాం. జీవితంలో ఉన్నత స్థానానికి రావాలంటే గురువుల దీవెనలు ఎంతో అవసరం" అని విద్యార్థులకు హితవు పలికారు.తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయులదే కీలక స్థానమని, అలాంటి గురువులు దైవసమానులని కొనియాడారు. ఆడపిల్లలను కొంతవరకే చదివించి పెళ్లి చేసేయాలనే ఆలోచనను తల్లిదండ్రులు వీడాలని సూచించారు. జుబేదా, రిహానా వంటి చిన్నారుల మేధస్సు దేశానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించాలని కోరారు.శారీరక దారుఢ్యానికి వ్యాయామం ఎంత అవసరమో, మానసిక దారుఢ్యానికి పుస్తకాలు చదవడం కూడా అంతే ముఖ్యమని పవన్ కల్యాణ్ నొక్కిచెప్పారు. »Books are the training weights for your mind. ఒక లక్షమంది మెదళ్లను కదిలించే శక్తి చదువుకు ఉంది" అని వ్యాఖ్యానించారు. ఇటీవల పిఠాపురం స్కూల్‌లో ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన చిన్న గొడవను కొందరు రాజకీయ లబ్ధి కోసం కుల గొడవగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని, అందుకే పిల్లల విషయంలో తల్లిదండ్రుల ప్రమేయం చాలా అవసరమని స్పష్టం చేశారు.ఆడపిల్లలకు చదువుతో పాటు ఆత్మరక్షణ విద్యలు కూడా అవసరమని, మార్షల్ ఆర్ట్స్ నేర్పిస్తున్న ఉపాధ్యాయురాలు గౌస్యను ప్రత్యేకంగా అభినందించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, బలవర్ధకమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. అంతేకాదు, పాఠశాలకు గది నిండా పుస్తకాలు, 25 కంప్యూటర్లతో ఒక లైబ్రరీని ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల మైండ్‌సెట్ మారాలి: మంత్రి నారా లోకేశ్

- ప్రభుత్వ పాఠశాలలపై చిన్నచూపు వద్దన్న లోకేశ్
- 2029 నాటికి ఏపీ విద్యావ్యవస్థను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతామన్న లోకేశ్
- విద్యతో పాటు నైతిక విలువల బోధనకు అధిక ప్రాధాన్యం
- బడిని బలోపేతం చేసేందుకు మెగా పీటీఎం కార్యక్రమాలు
- పాఠశాలల అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని స్పష్టం



అమరావతి : ప్రభుత్వ పాఠశాలల పట్ల సమాజంలో, ముఖ్యంగా తల్లిదండ్రుల్లో ఉన్న చిన్నచూపు ధోరణి మారాలని, వారి మైండ్‌సెట్ మారినప్పుడే విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. పాఠశాలల్లో రాజకీయాలకు ఏమాత్రం తావులేదని స్పష్టం చేసిన ఆయన, 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భామినిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన 'మెగా పీటీఎం 4.0' కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "ప్రభుత్వ బడులపై కొంతమందికి చిన్నచూపు ఉంది. ఆ ఆలోచనా ధోరణి మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు రాబోయే మూడేళ్లలో 'ఏపీ మోడల్ ఎడ్యుకేషన్' సాధించాలని ఆదేశించారు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా, టెక్నాలజీని జోడించి మెరుగైన విద్యను అందిస్తాం. 2029 కల్లా రాష్ట్ర విద్యారంగాన్ని నెంబర్ 1 స్థానానికి తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకుంటా" అని ధీమా వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గది నుంచే రూపుదిద్దుకుంటుందని ముఖ్యమంత్రి బలంగా విశ్వసిస్తారని లోకేశ్ తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదం డ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు, ప్రజాప్రతినిధులు అందరినీ బడితో అనుసంధానం చేయాలనే లక్ష్యంతోనే 'మెగా పీటీఎం' కార్యక్రమాన్ని ప్రారంభించా మన్నారు. బాపట్ల, సత్యసాయి జిల్లాల తర్వాత ఇప్పుడు పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల విద్యపై సమానంగా దృష్టి సారించామని వివరించారు.విద్యతో పాటు విద్యార్థులకు నైతిక విలువలు కూడా ఎంతో ముఖ్యమని లోకేశ్ నొక్కిచెప్పారు. "పిల్లల భవిష్యత్తుకు చదువు ఒక్కటే సరిపోదు, నైతిక విలువలు చాలా అవసరం. అందుకే ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు గారిని నైతిక విలువల సలహాదారుగా నియమించాం. ఆయన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పుస్తకాలు రూపొందిస్తున్నారు. 6 నుంచి 10వ తరగతి పిల్లలకు నైతిక విలువలపై పాఠాలు చెబుతున్నాం" అని తెలిపారు. ఇటీవల పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతదినోత్సవ వేడుకల్లో వేలాది మంది విద్యార్థులు చూపిన క్రమశిక్షణ, పరిశుభ్రతను స్ఫూర్తిగా తీసుకుని మన పాఠశాలలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ, ప్రముఖ కథా రచయిత కీ.శే. కాళీపట్నం రామారావు (కారా) మాస్టారు చెప్పిన 'సామాజిక రుణం' అనే మాటను లోకేశ్ గుర్తుచేశారు. "మనం తల్లి, తండ్రి, గురువు రుణాలతో పాటు సమాజ రుణం కూడా తీర్చుకోవాలి. మనమంతా కలిసి బడిని బాగుచేయడం ద్వారా ఆ సామాజిక రుణం తీర్చుకుందాం" అని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కూటమి అడుగులు: గొట్టిపాటి రవి కుమార్

## వైసీపీ హయాంలో ప్రజారోగ్యం కాగితాలకే పరిమితం : అద్దంకి పరిధిలో 38 సబ్ హెల్త్ సెంటర్లు మంజూరు




రాయల్ జర్నలిజం (అద్దంకి) డిసెంబర్ 05 : గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరులో ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్య కుమార్ తో కలిసి శుక్రవారం మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ముందుగా ఇరువురు మంత్రులు సంతమాగులూరు లో రూ.1.66 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్మాణం పూర్తి చేసుకున్న సంతమాగులూరు సచివాలయం %-% 2 ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఆ తరువాత పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. సంతమాగులూరుతో పాటు అద్దంకి, కొరిశపాడు గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం పూర్తయ్యిందని, వాటిని కూడా త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని ప్రకటించారు. అదే విధంగా ఏల్చూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.1.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే ఏల్చూరులోనూ పీ.హెచ్.సీ నిర్మాణం ప్రారంభిస్తామని చెప్పారు.

**దయాలసిస్, ఎయిడ్స్ రోగులకు అద్దంకిలోనే సేవలు....**

అడిగిన వెంటనే ప్రాథమిక వైద్య కేంద్రాలకు నిధులు మంజూరు చేసిన సహచర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి గొట్టిపాటి, అద్దంకి పరిధిలో మంజూరు అయిన 38 సబ్ హెల్త్ సెంటర్ల నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. సబ్ సెంటర్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణను వెంటనే పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా సబ్ సెంటర్ల నిర్మాణానికి ముందుకు వచ్చే స్థల దాతల పేర్లను భవనాలకు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. అద్దంకి పరిధిలోని దయాలసిస్ రోగులకు ఇబ్బంది లేకుండా 5 పడకల దయాలసిస్ సెంటర్ తో పాటు ఎయిడ్స్ చికిత్సా కేంద్రాన్ని కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తామని తెలిపారు. అద్దంకిలోని 30 పడకల ఆరోగ్య కేంద్రాన్ని ఆధునీకరిస్తామని మంత్రి చెప్పారు. ప్రజారోగ్యాన్ని వైసీపీ గాలికి వదిలేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్య శాఖ అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితం అయ్యిందని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. సంతమాగులూరు సచివాలయాన్ని కూడా సగం కట్టి వదిలేశారని, అదే విధంగా అత్యధిక ఆయకట్టు ఉన్న నాగార్జున సాగర్ అధికారులకు కూడా కనీసం కార్యాలయ భవనం లేకుండా చేశారని గత వైసీపీ ప్రభుత్వం పై ఆరోపణలు చేశారు.




**సీఎం, డీ.సీఎం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం**

ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రజలకు చెప్పిన హామీలన్నీ అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అద్దంకి ప్రజల కష్టాలు తీర్చేందుకు, ఇచ్చిన మాటకు కట్టుబడి అద్దంకికి ప్రత్యేక రెవిన్యూ డివిజన్ కేటాయించడమే కాకుండా, అద్దంకి నియోజకవర్గాన్ని సీఎం చంద్రబాబు మరలా ప్రకాశం జిల్లాలో కలిపేందుకు తగు చర్యలు తీసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో మాదిరి కక్షలు, కార్పణ్యాలకు తావు లేకుండా, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుగు వెళ్తుందని ఆయన వెల్లడించారు. ప్రజలకు ఏది అవసరమో దానిని అందిస్తున్నామన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్ కూడా అద్దంకి నియోజకవర్గానికి ఎంతో అండగా ఉన్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీతో కూడా సత్య కుమార్ కు అత్యంత సన్నిహిత సంబం ధాలు ఉన్నాయని తెలిపిన మంత్రి గొట్టిపాటి, ఆ పరిచయాలతోనే వైద్య, ఆరోగ్య శాఖకు నిధులు తీసుకు వచ్చి అభివృద్ధి చేస్తున్నారని అభినం దించారు.

**ఎలా చదువుతున్నారో తెలుసుకోవడానికే...**విద్యార్థులు ఎలా చదువుతున్నారో, ఏ విధంగా స్కూల్ కు వస్తున్నారో తెలుసుకొని... వారిని అనుసంధానించడానికే మెగా పేరెంట్ అండ్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో మంత్రి లోకేష్ ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టారని



తెలిపారు. డిఎస్సీ ద్వారా 16,300 మందిని ష్టభుత్వ ఉపాధ్యాయులుగా చేయడమే కాకుండా ప్రతి ఏడాది ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. అద్దంకి పరిధిలో ఉన్నత పాఠశాల విద్యార్థుల తో పాటు కొందరు ఇంటర్ విద్యార్థులకూ దాతల సహాయంతో సైకిళ్లను ఉచి తంగా అందించామన్నారు. సంతమాగులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు కాంటినెంటల్ కాఫీ అధినేత రాజేంద్ర ప్రసాద్ ఆర్థిక సహాయంతో 350 సైకిళ్లను, అసిస్ట్ సేవా సంస్థ ద్వారా 150 సైకిళ్లను శుక్రవారం అందించామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాలో పాఠశాల విద్యను నిర్వీర్యం చేసేలా చర్యలు చేపట్టారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. సంతమాగులూరు ఎస్సీ హాస్టల్ వైసీపీ ప్రభుత్వ హయాంలో సరైన సౌకర్యాలు లేక మూత పడిందని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరలా దానిని ఆధునీకరించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

# ప్రతి వాడలో దేవాలయ నిర్మాణం




పర్చూరు,డిసెంబర్ 05 పర్చూరు నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి, పునరుద్ధరణ, శోభాయమానంగా తీర్చిదిద్దడంపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు. దేవాలయాలు గ్రామాల ఆధ్యాత్మిక కేంద్రాలు, ప్రజల ధార్మిక విశ్వాసాలకు ప్రతీకలు అన్న భావనతో ఆయన ప్రణాళికాబద్ధంగా దేవాలయాల అభివృద్ధికి ఎమ్మెల్యే ముందుకు తీసుకెళ్తున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎండోమెంట్ అధికారులతో టీటీడీ ఆలయాల నిర్మాణం, సిజిఎఫ్ నిధులు, డిడిఎన్ఎస్ తీరు తెన్నులపై ఎమ్మెల్యే ఏలూరి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాడలో ఒక దేవాలయం నిర్మాణం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, దాతలు, ఎండోమెంట్ శాఖ కలిసి సమన్వయంతో ఆలయాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు. దేవాలయం అంటే ప్రజల భక్తికి ప్రతీక, గ్రామ సంస్కృతికి ప్రతిబింబం అన్నారు. ప్రతి గ్రామంలోని ఆలయం అభివృద్ధి చెందాలి. భక్తులకి మంచి సౌకర్యాలు, పవిత్ర వాతావరణం అందేలా అన్ని దేవాలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తాం" అని తెలిపారు. గ్రామ దేవతల ఆలయాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి గ్రామంలో దేవాలయాల ప్రస్తుత పరిస్థితులు, అభివృద్ధికి అవసరమైన పనులు, పునర్నిర్మాణానికి కావాల్సిన నిధులు%ॐ% అన్న విషయాలపై వివరాలు సేకరించి ప్రతిపాదన ఇవ్వాలని ఎమ్మెల్యే ఏలూరి ఆదేశించారు. సిజిఎఫ్ (సర్వ శ్రేయో నిధి)నిధులతో ఆలయాల పునర్నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ఎమ్మెల్యే ఏలూరికి ఘన సన్మానం...**

పర్చూరు నియోజకవర్గంలో పలు ఆలయాలకు భారీగా నిధులు మంజూరు చేయించిన ప్రియతమ నేత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ను ఆయా గ్రామాల నాయకులు మహిళలు వేద పండితులతో కలిసి ఘనంగా సత్కరించారు. పురోహితులు ఆశీర్వచనాలతో గ్రామస్తులు పూలమాల శాలువాతో సన్మానించారు.నియోజకవర్గంలో సుమారు రూ. 11 కోట్ల సీజీఎఫ్ నిధులతో ఆలయాల పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి చేశారు.

**ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే ఏలూరి..**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యలను ఎక్కడికక్కడ తక్షణమే పరిష్క రించాలని అధికారులు ఆదేశించారు. మండల స్థాయిలో సమస్యలను తక్షణమే పరిష్కరి ంచి తమ పరిధిలోని సమస్యలను ఉన్నతాధికారులకు సిఫార్సు చేయాలని ఆదేశించారు.

# చట్టబద్ధత ద్వారా మాత్రమే పిల్లలను దత్తత తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 05 : చట్టబద్ధత ద్వారా మాత్రమే పిల్లలను దత్తత తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ అధికారిణి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా శిశు గృహం నందు ఆశ్రమం పొందుతున్న ఇద్దరు పిల్లలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా దత్తత కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చట్టబద్ధంగా పిల్లలు లేని తల్లిదండ్రులకు దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లలను దత్తత కోరు తల్లిదండ్రులు సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ ఏజెన్సీ ( సిఎఆర్ ఎ ) ద్వారా వారి వివరాలను పోర్టల్ లో నమోదు చేయవలసి ఉంటుందని ఆయన అన్నారు. పెళ్లయిన తర్వాత రెండు సంవత్సరాల వరకు ఎవరికైతే పిల్లలు ఉండరో అటువంటి వారికి దత్తత తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు కారా పోర్టల్ లో వారి తాలూకు స్థితిగతులు, ఆర్థిక స్తోమత, ఆరోగ్య పరిస్థితులు, ఎటువంటి పిల్లలు కావాలి, ఏ వయసు వారు కావాలి సంబంధిత వివరాలు పొందుపరచాలన్నారు. కారా పోర్టల్ లోని జాబితాలో సీనియారిటీ ప్రకారం పిల్లలను దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు. సి ఎ ఆర్ ఎ పోర్టల్ లో పిల్లలను దత్తత కోసం నమోదు చేసుకున్న బెంగళూరు మరియు చెన్నై కు చెందిన దత్తత తల్లి దండ్రులకు కారా నూతన మార్గదర్శకాలనన ుసరించి దత్తత ఇవ్వడమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు.బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా పిల్లలను దత్తత ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. పిల్లలు లేని తల్లిదండ్రులు పిల్లల కొరకు మిషన్ వాత్సల్య పోర్టల్ నందు నమోదు చేసుకున్న యెడల వారికి ప్రభుత్వం నుండి చట్టబద్ధమైనటు వంటి దత్తత ద్వారా పిల్లల్ని ఇవ్వడం జరుగుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి డి రాధా మాధవి,జిల్లా బాలల పరిరక్షణ అధికారి , కృష్ణ బాలల సంరక్షణ అధికారి పురుషోత్తమరావు, శిశు గృహ మేనేజర్ రోజిలిన్,



దత్తత తల్లిదండ్రులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణ బద్రతా చెర్యలు చేపట్టిన జిల్లా పోలీస్ అధికారులు

- వాహనాల వేగ నియంత్రణకు కావలసిన ఏర్పాట్లు చేయాలి
- ప్రధాన రహదారులన్నింట్లో బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించాలి





రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 05 : జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించాలని, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని జిల్లా పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ సూచించారు. శుక్రవారం రోడ్డు భద్రతపై జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం డీటీఆర్‌బీ అధికారులకు, జిల్లాలోని పోలీస్ అధికారులకు ఎస్పీ పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు సేఫ్టీ అడిషనల్ డీజీపీ ఆధ్వర్యంలో జరిగిన అన్ని జిల్లాల ఎస్పీల వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నామని తెలిపారు. బాపట్ల జిల్లాలో ప్రధానంగా ఎన్ హెచ్-16, ఎన్ హెచ్ -167 ఎ, ఎన్ హెచ్ -216, ఎన్ ఎఎం హైవే వంటి రహదారులు ఉన్నాయని, ఈ రహదారుల పరిధిలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి కారణాలు, నివారణ చర్యలు, అవసరమైన ఏర్పాట్లపై సమీక్షించడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం, ప్రధాన రహదా రులపై సైన్ బోర్డులు పెట్టించడం, ప్రమాదాలు నివారించేందుకు అవసరమైన చోట రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడం, రిఫ్లెక్టివ్ రేడియం స్టిక్కర్లు అతికిం చిన ఇసుక డ్రమ్ములను నిలపడం, ఇంజనీరింగ్ లోపాలు ఉన్న ప్రాంతాలను గుర్తించడం, ముఖ్య కూడళ్లలో రాత్రి సమయంలో లైటింగ్ సరిగా లేని చోట్ల లైట్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించడానికి పాఠశా లలు, కళాశాలలో ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రధాన రహదారులు మరియు రాష్ట్ర రహదారులపై తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వాటిని అదుపు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, త్వరలోనే పోలీస్ స్టేషన్‌ల వారీగా ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు గురించి అవగాహన కలిగి వాటిని కచ్చితంగా పాటించాలని, "ఎవరికో ప్రమాదం జరిగిందిలే" అనే నిర్లక్ష్య భావనతో కాకుండా ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరే విధంగా ప్రవర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, జిల్లా డి టి ఆర్ బి సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించాలి

**మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ లో పొలిట్ బ్యూరో సభ్యురాలు సీతారామలక్ష్మి**



భీమవరం డిసెంబర్ 5 భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలిచే లక్ష్యంతో విద్యార్థులంతా సంకల్ప సహితులై గట్టిపట్టుతో ప్రయత్నించాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరం పీఎస్ఎం బలికొన్నత పాఠశాలలో 3.0 మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించారు. సీతారామలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలు మరింత మెరుగుపర్చేలా కూటమి ప్రభుత్వం అనేక నూతన విద్యావిధానాలను అందుబాటులో తెచ్చిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు సంకల్పాలకు ప్రతిరూపాలని అన్నారు. విద్యార్థుల నైపుణ్యాల స్థాయిలను గ్రహించి విద్యాబోధన చేయాలన్నారు. రానున్న టెన్త్ పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర?తే లక్ష్యంగా ప్రతి విద్యార్థి ప్రతిభ చూపే విధంగా శ్రద్ధ వహించాలని రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ అనేక సూచనలు చేస్తున్నారని దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, మాజీ కౌన్సిలర్ ముస్లిం మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి నౌషాద్,ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండి షబీనా టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు గొలగాని రమేష్,భీమేశ్వర దేవస్థాన చైర్మన్ గనిరెడ్డి త్రినాథ్ కోటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# లక్ష్మీ నరసింహస్వామి వారిని ఇండియా క్రికెట్ టీమ్ సభ్యులు

**కోచ్ గౌతమ్ గంభీర్, సీఈవో ప్రశాంత్**



భీమవరం డిసెంబర్ 5 సింహాచలం శ్రీవరాహ లక్ష్మీ నరసింహస్వామి వారిని ఇండియా క్రికెట్ టీమ్ సభ్యులు శుక్రవారం దర్శించుకున్నారు. ఇండియా టీమ్ కోచ్ గౌతమ్ గంభీర్, విశాఖపట్నం క్రికెట్ స్టేడియం సీఈవో, ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ మాజీ వైస్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే అంజిబాబు కుమారుడు పులపర్తి ప్రశాంత్, టీమ్ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో వారికి స్వాగతం పలికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించి ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ మర్యాదలతో వారిని సత్కరించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశాలు దోహదం

**దెందులూరు జిల్లాపరిషత్ హైస్కూల్ ప్లస్ లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి**
**మెగా పిటిఎం -3. ా లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**
**విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**



ఏలూరు . ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపరిచేందుకు పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు ఎంతగానో దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక శ్రీమతి గారపాటి హైమావతి దేవి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ లో శుక్రవారం పండుగ వాతావరణంలో జరిగిన మెగా పిటిఎం -3. %ా% కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ తమ పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని ప్రతీ తల్లితండ్రులు తెలుసుకుని వాటిని మెరుగుపరచుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. గత జులై, 10వ తేదీన జిలాల్లోని అన్ని ప్రభుత్వ, పాఠశాలలు, కళాశాల ల్లో నిర్వహించిన మెగా పిటిఎం -2. O కార్యక్రమం మంచి ఫలితాలు ఇచ్చిందన్నారు. విద్యావ్యవస్తలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిందని, వాటిని అందిపుచ్చుకుని విద్యార్థులు ఉజ్వల భవితను సాధించాలన్నారు. . ప్రభుత్వ పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర?త స్థాయిని సాదించేందుకు ఉపాధ్యాయులు క ృషి చేయాలని, అందుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలన్నారు. ఏ సబ్జెక్టులలో ఏ విద్యార్థి వెనుకబడి ఉన్నాడో తెలుసుకుని, వారిపై ప్రత్యేక ద ృష్టి కేంద్రీకరించి అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు తాను అందిస్తానని, అందుకు ప్రతిగా చక్కగా చదువుకుని మంచి ఫలితాలు సాదించాలన్నారు.దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో తల్లికి వందనం కార్యక్రమానికి అత్యధిక నిధులు కేటాయించడం , విద్యాభివ ృద్ధికి తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటిని మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులతో చర్చించేందుకు పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు మంచి వేదికని, ఇటువంటి కార్యక్రమానికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారన్నారు. ప్రతీ విద్యార్థి తల్లితండ్రులు మెగా పిటిఎం కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనేలా ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దెందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా క ృషి చేయాలన్నా.ఈ సందరరేగా రైజింగ్ స్టార్ సాధించిన విద్యార్థి, ఎం ఎం ఎస్ స్కాలర్షిప్ సాధించిన విద్యార్థులు, మాక్ అసెంబ్లీ కి ఎంపికైన విద్యార్థులకు మెమెంటోలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందరరేగా పాఠశాలకు అవసరమైన క్రీడా పరికరాలు, ప్రహరీ గోడ, టాయిలెట్లు, క్రీడా స్థలం అభివ ృద్ధి, సైకిల్ స్టాండ్ తదితర సౌకర్యాలను కల్పించాల్సిందిగా విద్యార్థులు కోరగా, మంజూరు చేస్తామని కలెక్టర్, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందరంగా బాల్య వివాహాలను నిర్మూలిస్తామని సభకు హాజరైన అందరితో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో జిల్లా విద్య శాఖాధికారి వెంకటలక్ష్మమ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, గ ృహ నిర్మాణ శాఖ పీడీ సత్యనారాయణ ఐసిడిఎస్ శారద, జిల్లా బాలల సంరక్షణాధికారి సూర్యచక్రవేణి, తహసీల్దార్ సుమతి, ఎంఈఓ ఏ .వి. ఎన్ .వి. ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లపట్ల విజయ్ కుమార్, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బొత్సా కిషోర్, సర్పంచ్ తోట ఏసమ్మ ప్రభ ృతులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, తల్లితండ్రులకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యేలు భోజనం స్వయంగా వడ్డించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

# విద్యార్థులు ఒక లక్ష్య నిర్దేశించు కుని దాని సాధన కు కృషి చేయాలి

- చదువుతోపాటు ఆటలు కూడా ఒక భాగం కావాలి
- తల్లిదండ్రులు వారానికి ఒకసారి ఉపాధ్యాయులను సంప్రదించి పిల్లలు గురించి తెలుసుకోవాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



ఆకివీడు:డిసెంబర్ 05 శుక్రవారం ఆకివీడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో మెగా పేరెంట్ – టీచర్ మీట్ కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, స్కూల్ ఆవరణలో పరిసరాలను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఒకచోట కూర్చోబెట్టి మాట్లాడారు. విద్యార్థులు విద్యా ప్రమాణాలు గురించి అడిగి తెలుసుకున్నారు. మీరు భవిష్యత్తులో ఏమి అవ్వాలనుకుంటున్నారు. అనుకున్నది సాధించాలంటే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలని విద్యార్థులతో అన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఏమి చేస్తున్నారు ఎలా చదువుతున్నారు. ఏ విషయంలోనైనా ఇబ్బంది పడుతున్నారా ఎప్పటికప్పుడు గమనించాలని అన్నారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మధ్య అభినవ సంబంధం ఉండాలని అన్నారు. విద్యార్థి ప్రవర్తన ఎలా ఉంది? ఏ విషయంలో ఇబ్బంది పడుతున్నారు సమస్యలను తెలుసుకోవాలని అన్నారు. ఇలాంటి సమావేశాల వల్ల విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించవచ్చునని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధనకు క ృషి చేయాలని అన్నారు. ఒకరిని ఒకరు సాంప్రదించు కొని మంచి లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. ప్రైవేటు స్కూలు కన్నా ప్రభుత్వ పాఠశాలలో మంచి వసతులతో కూడిన విద్యా బోధనలు చేసే ఉపాధ్యాయులు ఉన్నారని రెగ్యులర్ కోర్సుతోపాటు వ ృత్తి విద్యా కోర్సులు కూడా ఈ పాఠశాలలో ఉన్నాయని పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే చదువుతోపాటు ఆటలు కూడా ఆడాలని, ఆటలాడటం వలన మానసిక ఉల్లాసం శరీర ధారుఢ్యం కలుగుతుందని అన్నారు. సెల్ ఫోన్లు మంచికే ఉపయోగించాలి తప్ప అనవసరం లేనివి చూడకూడదని విద్యార్థులకు సూచించారు పిల్లలు స్కూలులో ఎలా చదువుతున్నారు ఇంటి వద్ద ఎలా ఉంటున్నారు. తల్లిదండ్రులు గమనించాలని అన్నారు. వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. వారానికి ఒకసారి ఉపాధ్యాయులు కలిసి విద్యార్థి యొక్క ప్రోగ్రెస్ గురించి తెలుసుకోవాలని సూచించారు. స్కూలు అభివ ృద్ధికి



సహకారం అందించిన పూర్వ విద్యార్థులను, దాతలను అభినందించారు.తల్లిదండ్రులు వారానికి ఒకసారి ఉపాధ్యాయులను సంప్రదించి పిల్లల గురించి తెలుసుకోవాలన్నారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి విద్యార్థులు, పేరెంట్స్ తో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసి ఎం.శ్యాంసుందర్, ఎంఈఓ రవీంద్ర, ప్రధానోపాధ్యాయులు పారానాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లా వెంకట్రావు, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ బొర్రా వెంకటేశ్వరమ్మ, గ్రంథం ఉమా సత్యనారాయణ, లైన్స్ క్లబ్ సభ్యులు రాజరాజేశ్వరి, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భూసారాన్ని పెంచేందుకు సాంకేతిక పరిశోధనలు రావాలి: వ్యవసాయ శాఖ జె డి ఏ జెడ్ వెంకటేశ్వరరావు



భీమవరం డిసెంబర్ 5 భూసారాన్ని పెంచేందుకు వ్యవసాయ రంగంలో ఆర్గానిక్ వినియోగంతో పాటు భవన నిర్మాణాల సమయంలో కూడా గ్రీనరీని అభివ ృద్ధి చేయాలని వ్యవసాయ శాఖ జె డి ఏ జెడ్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. వరల్డ్ సాయిల్ డే – 2025 ని పురస్కరించుకొని స్థానిక ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రో ఎడ్యుకేషన్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్వీనర్ డాక్టర్ కే యం గణేష్ అధ్యక్ష వహించారు. ఈ సందరరేగా జె డి ఏ జెడ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భూమిలో న్యూట్రన్స్ బాగా తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. ఇది ఆహార ధాన్యాల పైన, హార్టికల్చర్ పైన చాలా ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని నివారణకు సాంకేతిక పరిశోధనలతో పాటు ఆర్గానిక్ పంటలు, గ్రీన్ హౌస్, అపార్ట్మెంట్ల వద్ద గ్రీనరీస్ అభివ ృద్ధి చేయడంతో పాటు చుట్టూ హార్టికల్చర్ అభివ ృద్ధి చేస్తే కొంత మేరకు మంచి ఫలితాలు వస్తాయన్నారు. వేసవిలో వేడి వాతావరణం లో నవధాన్యాలు పంటలు పండించి వరి చేను లో భూసారాన్ని పెంచే విధంగా కృషి చేయాలని వివరించారు. అదేవిధంగా వరి కోతల అయిన తర్వాత చేలో మిగిలిన గడ్డిని మంటపట్టే విధానానికి రైతులు స్వస్తి పలకాలని ఇది భూమి నీరు వాతావరణాన్ని కాలుష్యం చేస్తుంది అని రైతులు గ్రహించాలని గట్టిగా నొక్కి చెప్పారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ వ్యవసాయ రంగం హార్టికల్చర్ లో ఆర్గానిక్ సాగు వలన మంచి ఫలితాలు వస్తున్నాయని సాఫ్ట్వేర్ నుండి కూడా ఇటీవల కాలంలో వ్యవసాయ రంగంలోకి యువత వచ్చి భూసారాన్ని పెంచే విధంగా ఆర్గానిక్ పంటలు పండిస్తున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీక ృష?ంరాజు మాట్లాడుతూ భారతదేశం సాంకేతిక ప్రగతి సాధిస్తున్న కాలుష్య నివారణలో మాత్రం ఆశించిన ప్రగతి సాధించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గాలి నీరు వాతావరణం అన్ని కాలుష్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీని నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ జి శ్రీ బాల, ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ టి వంశీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 7 న,ఆర్మేడ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే



భీమవరం డిసెంబర్ 05 ఈ నెల 7 న,ఆర్మేడ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే సందరంగా ఫండ్ సేకరణ నిమిత్తము ఎపి పంచాయతీ రాజ్,రూరల్ డెవలప్మెంట్ ఇంజనీరింగ్ శాఖ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు విరాళములు సేకరించిన మొత్తము రూ.27,500లు డ్రాఫ్ట్ రూపములో గౌరవ గవర్నర్ వారి కార్యాలయం "లోక్ భవన్"లో జాయింట్ సెక్రటరీ కి శుక్రవారం రాష్ట్ర సంఘం అధ్యక్షులు టి.ఎమ్.బి.బుచ్చిరాజు, జనరల్ సెక్రటరీ ఉప్పలపాటి .కూర్మారావు,వైస్ ప్రెసిడెంట్ ఎమ్.వి.రంగాచార్యులు కలిసి అందజేశారు. దేశంకోసం పనిచేస్తున్న సైనికుల సంక్షేమం కోసం స్వఛరేదముగా దేశభక్తితో విరాళాలు అందించిన పెన్షనర్స్ సూర్తేని జాయింట్ సెక్రటరీ ప్రత్యేకంగా అభినందించారు.

# గుంటూరు జీఎంసీ పరిధిలోకి మరికొన్ని గ్రామాలు విలీనం..

## లిస్ట్ ఇదే, మీ ఊరి పేరు ఉందేమో చూస్కోండి




అమరావతి : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోకి మరిన్ని గ్రామాలు రానున్నాయి! పాలనాపరమైన హద్దులను స్పష్టం చేస్తూ, వచ్చే జనగణనకు ముందే ఈ విలీన ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు వేగంగా కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రతిపాదనలు ఇప్పటికే జిల్లా పంచాయతీ అధికారి ద్వారా జీఎంసీకి చేరాయి. ఈ విలీనం వల్ల నగర విస్తరణతో పాటు, గ్రామాలకు మెరుగైన సౌకర్యాలు కూడా అందుబాటులోకి రానున్నాయి.గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోకి మరికొన్ని గ్రామాలు విలీనం కానున్నాయి. తాజాగా మరో 11 గ్రామాలు కూడా జీఎంసీలోకి మారబోతున్నాయి. ఈ విలీనం ప్రక్రియను వేగవంతం చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ 11 గ్రామాలను %+వీజ%లోకి విలీనం చేయడం ద్వారా నగర విస్తరణ జరగనుంది. గ్రామసభల్లో ప్రజల అభిప్రాయాలను సేకరించి, వాటిని తీర్మానాలుగా మార్చారు. ఈ తీర్మానాలు ఇప్పుడు జిల్లా పంచాయతీ అధికారి ద్వారా %+వీజ%కి నవంబర్ 25న చేరాయి. ఈ ప్రక్రియలో కలెక్టర్ పాత్ర కీలకం. ఆయన ఆమోదం తర్వాతే %+వీజ% కౌన్సిల్ ఈ ప్రతిపాదనను పరిశీలిస్తుంది. కౌన్సిల్ ఆమోదం పొందిన తర్వాత, తుది నిర్ణయం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపుతారు. ఈ మొత్తం ప్రక్రియను రెండు వారాల్లో పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అందుకే పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ విలీనం వల్ల నగరానికి కొత్త ఆదాయ వనరులు సమకూరడంతో పాటు, గ్రామాలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి.గుంటూరు నగర పాలక సంస్థ (జీఎంసీ) పరిధిలోకి మరిన్ని గ్రామాలను విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేశారు. వచ్చే ఏడాది నుంచి జరగనున్న జనగణనకు ముందు, పాలనాపరమైన హద్దులను ఖరారు చేయడానికి డిసెంబర్ 31 లోపు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో జీఎంసీ కమిషనర్ జిల్లా పంచాయతీ అధికారులకు లేఖ రాసి, విలీనం చేయాలనుకుంటున్న గ్రామాల వివరాలను కోరారు. పది గ్రామ పంచాయతీలను జీఎంసీలో గతంలో 15 ఏళ్ల క్రితం విలీనం చేశారు. అయితే చాలాకాలంగా జీఎంసీలో గుంటూరు రూరల్ పరిధిలోని కొన్ని గ్రామాలను కలపాలని ప్రతిపాదనలు ఉన్నాయి. వాస్తవానికి ఈ గ్రామాల పంచాయతీ కేంద్రాలు జీఎంసీలో ఉన్నాయి.. కానీ అనుబంధ గ్రామాలు పంచాయతీ శాఖల పరిధి ఉన్నాయి. అందుకే ఈ సమస్యను పరిష్కరించే దిశగా ఉన్నతాధికారుల సూచనలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయాల మేరకు కసరత్తు జరుగుతోంది.ప్రస్తుతం జీఎంసీలోకి విలీనం చేయడానికి ప్రతిపాదించిన గ్రామాల జాబితాలో.. లాలుపురం, మల్లవరం, చల్లవారిపాలెం, చినపలకలూరు, దాసుపాలెం, గోర్లవారిపాలెం, జొన్నలగడ్డ, తురకపాలెం, ఓబులునాయుడుపాలెం, తోకావారిపాలెం, వెంగళాయపాలెంలు ఉన్నాయి. ఈ గ్రామాలను జీఎంసీలో కలపడం వల్ల అక్కడి అభివృద్ధికి ఊతం లభిస్తుందని భావిస్తున్నారు. జనగణనకు ముందు పాలనాపరమైన హద్దులను స్పష్టం చేయడం ప్రభుత్వానికి చాలా ముఖ్యం. అందుకే జీఎంసీ కమిషనర్ ఈ మేరకు చర్యలు చేపట్టారు. ఈ విలీన ప్రక్రియ పూర్తయితే, ఆయా గ్రామాలకు మెరుగైన సౌకర్యాలు, అభివృద్ధి ప్రణాళికలు అందుబాటులోకి వస్తాయి. మొత్తం మీద గుంటూరు జీఎంసీ పరిధిలోకి మరికొన్ని గ్రామాలు కూడా విలీనం కానున్నాయి.

# రూ.2 కోట్ల విలువైన భవనాన్ని ఆలయానికి రాసిచ్చాడు..



అమరావతి :కాకినాడ జిల్లా పిఠాపురంలోని శ్రీపాద వల్లభ మహాసంస్థానానికి విశ్రాంత ఉద్యోగి చక్కా కుక్కుటేశ్వరరావు, ఆయన కుమారుడు వెంకట రాజేశ్వర్ రూ.2 కోట్ల విలువైన భవనాన్ని విరాళంగా అందించారు. శ్రీపాద దత్త జయంతి సందర్భంగా ఈ భారీ విరాళాన్ని ఆలయ ఈవోకు అందజేశారు. అదేవిధంగా నాలుగు రోజుల క్రితం అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానానికి ఒక దాత తన పెంకుటిల్లును విరాళంగా ఇచ్చారు. కాకినాడ జిల్లా పిఠాపురంలోని శ్రీపాద వల్లభ మహాసంస్థానానికి భక్తుడు భారీ విరాళాన్ని అందజేశారు. కాకినాడకు చెందిన విశ్రాంత ఉద్యోగి చక్కా కుక్కుటేశ్వరరావు, ఆయన కుమారుడు వెంకట రాజేశ్వర్ రూ.2 కోట్ల విలువైన భవనాన్ని అందించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన వెంకట రాజేశ్వర్, తన తండ్రితో కలిసి ఈ భారీ విరాళాన్ని శ్రీపాద దత్త జయంతి సందర్భంగా గురువారం శ్రీపాద వల్లభుడి సన్నిధిలో ఆలయ ఈవో సౌజన్యకు అంగీకార పత్రం అందజేశారు. 940 చదరపు అడుగుల స్థలంలో నిర్మించిన ఈ వసతి భవనం విలువ రూ.కోట్లని చెబుతున్నారు. ఈ భవనాన్ని భక్తుల సౌకర్యార్థం వినియోగిస్తామని ఆమె పేర్కొన్నారు. శ్రీపాద దత్త జయంతి పవిత్రమైన రోజున ఈ విరాళాన్ని అందించడానికి వారు నిర్ణయించుకున్నారు. కుక్కుటేశ్వరరావు, కుమారుడు వెంకట రాజేశ్వర్‌లు ఈ భవనాన్ని త్వరలోనే ఆలయం పేరున అధికారికంగా రిజిస్ట్రేషన్ చేయిస్తామని ఈవో సౌజన్యకు తెలిపారు. దత్త జయంతి సందర్భంగా ఈ అంగీకార పత్రాన్ని సమర్పించారన్నారు. ఈ విరాళాన్ని ప్రకటించిన తండ్రీకొడుకులను ఆలయ మర్యాదలతో సత్కరించారు.. వేదపండితులు ఆశీర్వచనాలు పలికారు.. వారి ఉదారతను ఈవో ప్రశంసించారు.కాకినాడ జిల్లా అన్నవరం సత్యనారాయణస్వామివారికి మరో భక్తుడు భారీ విరాళం అందజేశారు. అన్నవరానికి చెందిన ఒక దాత సత్యనారాయణ స్వామి దేవస్థానానికి తన 98.51 చదరపు గజాల పెంకుటిల్లును విరాళంగా ఇచ్చారు. ఈ ఇంటి ప్రభుత్వ విలువ రూ.3.82 లక్షలు ఉంటుందని చెబుతున్నారు. అదే మార్కెట్ విలువ రూ. 40 లక్షలు ఉంటుందన్నారు. పెంకుటిల్లును విరాళంగా అందజేశారు. దాత తరఫున లింగంపల్లి వెంకట సూర్య సత్యనారాయణ ఇంటి అన్నవరం ఆలయ ఈవో వీర్ల సుబ్బారావుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఈవో అభినందించారు. ఇంటిని ఆలయానికి రాసిచ్చిన ఆ దాత ఎవరో వివరాలు మాత్రం చెప్పలేదు. తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాలకు ఇలా ఇళ్లు, బంగారం, డబ్బులు, విలువైన వస్తువులు, వాహనాలను కానుకలుగా ఇవ్వడం ఆనాయితీగా వస్తోంది. భక్తులు తమ కోరికలు తీరిన సమయంలో వీటిని ఆలయాలకు అందజేస్తుంటారు.

# తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనం.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల లెటర్లతో.. వీళ్లు మాములోళ్లు కాదు



అమరావతి : తిరుమల శ్రీవారి వీఐపీ దర్శనం పేరుతో నకిలీ సిఫార్సు లేఖలు సృష్టించి భక్తులను మోసం చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పేర్లతో నకిలీ లెటర్ ప్యాడ్‌లు తయారు చేసి, ఒక్కొక్కరి నుంచి రూ.10 నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు దళారులను నమ్మవద్దని, టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే దర్శనాలు బుక్ చేసుకోవాలని సూచించారు. తిరుమల శ్రీవారి దర్శనం పేరుతో నకిలీ సిఫార్సు లేఖలతో భక్తుల్ని బురిడీ కొట్టిస్తున్నారు ఇద్దరు వ్యక్తులు. కొంతకాలంగా ఈ లేఖల దందా చేస్తుండగా.. భక్తులను మోసం చేస్తు ఆన్న ఇద్దరు వ్యక్తులను తిరుమల టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పేర్లతో నకిలీ లెటర్ ప్యాడ్‌లు తయారు చేసి, వీఐపీ బ్రేక్ దర్శనం ఇప్పిస్తామని చెప్పి ఒక్కొక్కరి నుంచి రూ.10 నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నారని పోలీసులు తెలిపారు. వీరిని తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన బల్లి ప్రవీణ్ కుమార్, దేవత చెంచు బాలాజీగా గుర్తించారు.ఈ మోసగాళ్లు ఇద్దరు సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి పేర్లతో నకిలీ లెటర్ ప్యాడ్‌లను తయారు చేశారు. వీటి సాయంతో హైదరాబాద్‌కు చెందిన భక్తుల్ని సంప్రదించి.. ఈ నకిలీ లేఖలతో వీరు మోసాలకు పాల్పడుతున్నారు. భక్తుల నుంచి ఫిర్యాదులు రావడంతో పోలీసులు వీరిపై నిఘా ఉంచి పట్టుకున్నారు. నిందితుల నుంచి నకిలీ పత్రాల తయారీకి ఉపయోగించిన డేటాతో పాటుగా ల్యాప్‌టాప్, ప్రింటర్, మొబైల్స్, బ్యాంక్ పాస్ పుస్తకాలు, రూ.వెయ్యి డబ్బులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఇద్దరు కేటుగాళ్లపై తిరుపతి జిల్లా గూడూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, తిరుమల టూటౌన్ పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. పోలీసుల దర్యాప్తులో వీరు మరికొన్ని మోసాలకు పాల్పడినట్లు తేలింది. పోలీసులు వీరిని ప్రశ్నిస్తున్నారు. కొందరు భక్తులు దర్శనం కోసం తిరుమల వెళ్లాక మోసపోయామని గుర్తిస్తున్నారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారు. కొందరైతే శ్రీవారి దర్శనం క్యూ లైన్లలోకి వెళ్లిన తర్వాత నకిలీ టికెట్లు అని తెలిసి వెనక్కు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇలా చాలా రకాలుగా భక్తుల్ని కేటుగాళ్లు తిరుమల శ్రీవారి దర్శనం పేరుతో మోసం చేస్తున్నారు.టీటీడీ పదే, పదే దళారుల్ని నమ్మి మోసపోవద్దని హెచ్చరిస్తూనే ఉంది. అయినా సరే కొందరు భక్తులు తిరుమల శ్రీవారి వీపీఐ దర్శనం కోసం దళారుల్ని సంప్రదిస్తున్నారు.. మోసపోతున్నారు. భక్తులు దళారుల మాటలు నమ్మొద్దని.. టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే దర్శనాలు, వసతి గదుల్ని బుక్ చేసుకోవాలని సూచిస్తున్నారు. వీఐపీ బ్రేక్ దర్శనాల పేరుతో ఇచ్చే సిఫార్సు లేఖల విషయంలో జాగ్రత్తగా ఉండాలంటున్నారు. ఒకవేళ ఎవరైనా దళారులు దర్శనం కల్పిస్తామని చెబితే.. వారి సమాచారాన్ని వెంటనే టీటీడీకి తెలియజేయాలని సూచిస్తున్నారు. గతంలో కూడా పలువురు దళారుల్ని పోలీసులు అరెస్ట్ చేశారు.. అయినా సరే కొందరు ఇంకా భక్తుల్ని మోసం చేస్తూనే ఉన్నారు.

# విశాఖలో సరికొత్త థ్రిల్.. రూ.90 కోట్లతో వర్చువల్ రియాల్టీ ఎరీనా




విశాఖపట్నం : విశాఖపట్నంలో వర్చువల్ గేమింగ్ కోసం ప్రత్యేక పార్క్ రానుంది. రుషికొండలో 2.82 ఎకరాల్లో రూ.90 కోట్లతో పీపీపీ కింద ఈ పార్క్ నిర్మించబడుతుంది. ఇందులో వైజాగ్ ఎక్స్‌పీరియన్స్, 3 స్టార్ హెూటల్, వీఆర్ గేమింగ్ జోన్ వంటి ఆకర్షణలు ఉంటాయి. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. అలాగే సోమవారం రోజు విశాఖపట్నం కైలాసగిరిపై రూ.7 కోట్లతో దేశంలోనే అతిపెద్ద గ్లాస్ బ్రిడ్జి ప్రారంభమైంది.విశాఖపట్నానికి గూగుల్, కాగ్నిజెంట్, టీసీఎస్ సహా ఐటీ కంపెనీలు క్యూ కట్టాయి. త్వరలోనే మరికొన్ని కంపెనీలు కూడా రాబోతున్నాయి. ఐటీ కంపెనీలు, పరిశ్రమలు మాత్రమే కాదు.. నగరంలో పర్యాటక రంగాన్ని కూడా అభివృద్ధి చేసే పనిలో ఉంది ప్రభుత్వం.. ప్రణాళికల్ని కూడా సిద్ధం చేస్తోంది. విశాఖపట్నంలో వర్చువల్ గేమింగ్ కోసం ఒక ప్రత్యేక పార్క్ రానుంది. వీఎంఆర్‌డీఏ (విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ) రుషికొండలో ప్రత్యేక పార్క్‌ను.. 2.82 ఎకరాల్లో రూ.90 కోట్లతో ఈ ప్రాజెక్టును పీపీపీ (ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం) కింద నిర్మించనుంది. ఈ పార్క్‌లో వైజాగ్ ఎక్స్‌పీరియన్స్ అండ్ వర్చువల్ రియాల్టీ ఎరీనా, 3 స్టార్ హెూటల్ కూడా ఉంటాయి. ఈ విషయాన్ని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్‌భరత్ తెలిపారు. ఈ కొత్త పార్క్‌లో ఎన్నో ఆకర్షణలు ఉండనున్నాయి. వర్చువల్ ఎక్స్‌పీరియన్స్, మిక్స్‌డ్ రియాల్టీ ఎస్కేప్ రూం, లేజర్ షోలు, 360 డిగ్రీల ఇమ్మర్సివ్ థియేటర్, వర్చువల్ టైం ట్రావెల్, వీఆర్ గేమింగ్ జోన్, డ్రైవ్-ఇన్ ఫుడ్ జోన్ వంటివి ఏర్పాటు చేస్తారు. అంతేకాకుండా, ఇక్కడ కేఫ్‌లు, ఫుడ్ కోర్టులు కూడా అందుబాటులోకి వస్తాయి. ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికపై కసరత్తు జరుగుతోందని అధికారులు తెలిపారు. వర్చువల్ రియాల్టీ అంటే కంప్యూటర్ ద్వారా సృష్టించిన ఒక కృత్రిమ ప్రపంచంలో మనం ఉన్నట్లుగా అనుభూతి చెందడం. 360 డిగ్రీల ఇమ్మర్సివ్ థియేటర్ అంటే తెరపై కనిపించే దృశ్యాలు మన చుట్టూ ఉన్నట్లుగా అనిపించడం. మిక్స్‌డ్ రియాల్టీ అంటే నిజ ప్రపంచంలోకి వర్చువల్ అంశాలను జోడించడం. విశాఖపట్నం కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జి ప్రారంభించిన సంగతి తెలిసిందే. దేశంలోనే అతి పెద్ద గ్లాస్ బ్రిడ్జిగా రూ.7 కోట్లతో వీఎంఆర్డీఏ నిర్మాణం చేశారు. ఈ బ్రిడ్జిని సందర్శించడానికి జనాలు తరలివస్తున్నారు.. పర్యాటకులతో పాటుగా చుట్టుపక్కల జిల్లాలకు చెందిన వారు ఎక్కువమంది వస్తున్నారు. గ్లాస్ బ్రిడ్జిపై నుంచి సముద్రాన్ని చూస్తూ ఫోటోలు, సెల్ఫీలు దిగుతున్నారు.. అక్కడ సందడి వాతావరణం కనిపిస్తోంది. ఛార్జీల విషయానికి వస్తే.. ఒకరికి రూ.250 కాగా, భార్యాభర్తలు ఒక కిడ్‌కు రూ.650గా నిర్ణయించారు. ఇందులో ఫ్యామిలీ కాంబో కింద భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలకు కలిపి రూ.800 ఫిక్స్ చేశారు. ఎవరైనా గ్రూప్‌గా వచ్చి 10మందికిపైగా ఉంటే ఒక్కో టికెట్ రూ.200గా నిర్ణయించారు. అంతేకాదు ఇందులో ఫ్రెండ్స్ కాంబో కింద ఐదుగురు ఉంటే ఒక్కో టికెట్ ధర రూ. 220గా నిర్ణయించారు. ఒక్కొక్కరు గ్లాస్ బ్రిడ్జిపై పదినిమిషాల పాటూ ఉండొచ్చు.. 40మంది చొప్పున బ్రిడ్జి పైకి పంపిస్తున్నారు.

# విశాఖ, విజయవాడలో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్..




విశాఖపట్నం: విశాఖ, విజయవాడ నగరాల్లో జాతీయ రహదారులపై డబుల్ డెక్కర్ కారిడార్లను నిర్మించడానికి అడుగులు పడుతున్నాయి. ఈ మేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ) ప్రాథమికంగా ఆమోదం తెలిపింది. ఇలా ఫ్లైఓవర్, మెట్రో లైన్ పనులు కలిపి చేపడితే.. రెండు నగరాల్లో.. %చీనా×%, మెట్రో రైలు కార్పొరేషన్లకు రూ. 563 కోట్లు ఆదా అవుతుందని అంచనా. ఫ్లైఓవర్లు, మెట్రో లైన్ వేర్వేరుగా నిర్మిస్తే ఖర్చు ఎక్కువ అవడంతో పాటు.. నగరాల్లో భూసేకరణ వ్యయం కూడా అదనపు భారం అవుతుంది.ఫ్లైఓవర్లు, మెట్రో లైన్‌ను వేర్వేరుగా నిర్మిస్తే ఖర్చు ఎక్కువ అవుతుంది. ఇక నగరాల్లో భూసేకరణ వ్యయం కూడా అదనపు భారం. ఈ సమస్యను పరిష్కరించడానికి డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ విధానం అందుబాటులోకి వచ్చింది. ఈ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌లో.. కింద వాహనాలు, పైన మెట్రో రైలు పరుగులు పెడుతుంది. ఇప్పటికే ఈ విధానాన్ని మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో అమలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోనూ డబుల్ డెక్కర్ కారిడార్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఇప్పుడు విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో.. జాతీయ రహదారులపై డబుల్ డెక్కర్ కారిడార్లను నిర్మించడానికి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సిద్ధమైంది.విశాఖ, విజయవాడలో ఇలా డబుల్ డెక్కర్ విధానంలో అటు ఫ్లైఓవర్‌లు.. ఇటు మెట్రో మార్గం ఒకే ప్రాజెక్టుగా చేపట్టడం వల్ల.. ఎన్‌హెచ్ఏఐ, మెట్రోరైల్ కార్పొరేషన్‌లకు కలిపి రూ. 563 కోట్లు మిగులుతాయని అధికారులు అంచనా వేశారు. డబుల్ డెక్కర్ కారిడార్ నిర్మాణం త్వరగా పూర్తి అవుతుంది. ట్రాఫిక్ సమస్యలు కూడా ఉండవు. ఇదే విషయాన్ని ఏపీ ప్రభుత్వం తాజాగా కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది. ఫ్లైఓవర్లు, మెట్రో లైన్ కలిపి ఒకే ప్రాజెక్ట్‌లా చేపట్టేందుకు అనుమతులు ఇవ్వాలని కోరింది. అంతేకుండా ఈ ప్రాజెక్టు పనులను ఎన్‌హెచ్ఏఐ, మెట్రో రైల్ కార్పొరేషన్.. రెండు సంస్థల్లో ఎవరు నిర్మాణ పనులు చేపట్టినా అభ్యంతరం ఉండదని చెప్పింది.వైజాగ్‌లోని కొమ్మాది నుంచి స్టీల్‌ప్లాంట్ వరకు 46.23 కిలోమీటర్లు మెట్రోరైల్ ప్రాజెక్టును మొదటి దశగా చేపట్టనున్న విషయం తెలిసిందే. ఇక ఇదే మార్గంలో మధురవాడ నుంచి స్టీల్‌ప్లాంట్ దాటాక లంకెలపాలెం వరకు జాతీయ రహదారి ఉన్న 12 కూడళ్ల వద్ద ఫ్లైఓవర్‌లు నిర్మించేందుకు ఎన్‌హెచ్ఏఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఇలా వేర్వేరు వంతెనలకు బదులు.. అంతా కలిపి ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. దీనికి ఎన్‌హెచ్ఏఐ ప్రాథమికంగా అంగీకరించినట్లు తెలుస్తోంది. విశాఖపట్నంలో మధురవాడ నుంచి తాటిచెట్లపాలెం వరకు 16 కిలోమీటర్లు, గాజువాక నుంచి స్టీల్‌ప్లాంట్ వరకు 4.10 కిలోమీటర్లు.. మొత్తం 20.10 కిలోమీటర్లు డబుల్ డెక్కర్ కారిడార్ నిర్మిస్తారు. మరోవైపు, విజయవాడలో కూడా మెట్రో మార్గం నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఇటీవలే విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టు టెండర్ల గడువు ముగిసింది. ఈ నేపథ్యంలోనే దీన్ని డబుల్ డెక్కర్ కారిడార్‌గా నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. విజయవాడ మీదుగా వెళ్లే చెన్నై-కోల్‌కతా జతీయ రహదారిపై.. మహానాడు కూడలి నుంచి నిడమానూరు వరకు 5.8 కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్ నిర్మించేందుకు ఎన్‌హెచ్ఏఐ ఇప్పటికే అంగీకారం తెలిపింది. అయితే ఇదే లైన్‌లో మెట్రో రైల్ ప్రాజెక్ట్ మంజూరవడంతో.. రెండూ కలిపి 4.33 కిలోమీటర్ల మేర డబుల్ డెకర్ కారిడా ర్‌గా నిర్మించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదించింది.


రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఆ జిల్లాకు మంచి రోజులొచ్చాయ్.. కొత్త బస్ డిపోతో పాటు..



హైదరాబాద్: ములుగు జిల్లాలోని మేడారం మహా జాతరకు వచ్చే ఏడాది కోటిన్నరకు పైగా భక్తులు తరలివస్తారని అంచనా. ఈ భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ఆర్టీసీ అన్ని జిల్లాల నుంచి ప్రత్యేక బస్సులు నడపనుంది. భక్తుల సౌకర్యార్థం వై జంక్షన్ వద్ద 20 ఎకరాలలో దాదాపు 3,600 బస్సులు నిలిపేందుకు వీలుగా తాత్కాలిక బస్టాండ్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. దీంతో పాటు.. జిల్లాలో రవాణా మెరుగు కోసం రూ. 5.91 కోట్లతో ఏటూరునాగారంలో కొత్త బస్ డిపో నిర్మాణం, ములుగులో కొత్త బస్టాండ్ నిర్మాణాలు జరుగుతున్నాయి.తెలంగాణలోని ములుగు జిల్లాలో దట్టమైన అడవుల మధ్య కొలువైన మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు అత్యంత వైభవంగా జరగనుంది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన ఈ మహా జాతరకు కోటిన్నరకు పైగా భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ భారీ సంఖ్యలో వచ్చే భక్తుల సౌకర్యార్థం, తెలంగాణ ఆర్టీసీ అన్ని జిల్లాల నుంచి ప్రత్యేక బస్సుల సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తోంది.మేడారం జాతరకు వచ్చే ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు.. ప్రయాణికుల రద్దీ వల్ల కలిగే ఇబ్బందులను తగ్గించేందుకు ఆర్టీసీ యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తోంది. జాతర ప్రాంతానికి సమీపంలో ఉన్న వై జంక్షన్ వద్ద దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో తాత్కాలిక బస్టాండ్‌ను నిర్మిస్తున్నారు. ఈ తాత్కాలిక బస్టాండ్‌లో ఒకేసారి 3,600 బస్సులను నిలిపేందుకు వీలుగా పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఇక్కడ ఉన్న చెట్లను తొలగించి స్థలాన్ని చదును చేస్తున్నారు.జాతర సమయంలో ప్రధాన రహదారులపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. అంతేకాక, భక్తులు బస్సుల నుంచి దిగే ప్రాంతంలో సరైన వసతులు, నీడ, తాగునీరు లేక ఇబ్బందులు పడుతుంటారు. ఈ తాత్కాలిక బస్టాండ్ ద్వారా బస్సులు నేరుగా భక్తులను దించి.. అక్కడ నుంచే తిరుగు ప్రయాణాన్ని మొదలుపెట్టేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇది ట్రాఫిక్ నియంత్రణకు, భక్తులకు సమయపాలన పాటించడానికి ఎంతో ఉపయోగపడుతుంది.ములుగు జిల్లాలో ప్రజల రవాణా అవసరాలను తీర్చడం కోసం.. ఆర్టీసీ రెండు ప్రాంతాలలో కొత్త బాస్టాండ్లు, ఒక బస్ డిపో నిర్మాణ పనులను చురుగ్గా చేపడుతోంది. ఏటూరునాగారం బస్ డిపో.. రూ. 5.91 కోట్ల వ్యయంతో 3.79 ఎకరాల విస్తీర్ణంలో ఏటూరునాగారంలో కొత్త బస్ డిపో నిర్మాణం జరుగుతోంది. ప్రస్తుతం ఫౌండేషన్ పనులు పూర్తయి.. ప్లింత్ బీమ్ పనులు కొనసాగుతున్నాయి. ఈ డిపో ద్వారా మేడారం, ఏటూరునాగారం వంటి ప్రాంతాలకు రవాణా సేవలు మెరుగుపడతాయి. అలాగే.. ములుగులోని పాత బస్టాండ్‌ను పూర్తిగా కూల్చివేసి.. రూ. 4.8 కోట్ల ఖర్చుతో కొత్త నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ బస్టాండ్‌లు ములుగు జిల్లా ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాన్ని అందిస్తాయి.

# తెలంగాణలో మరింత పెరగనున్న చలి.. 4 రోజులు గజగజ వణకాల్సిందే



హైదరాబాద్: దిత్వా తుఫాను తర్వాత రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మరింత క్షీణిస్తున్నాయి. దీంతో చలి తీవ్రత పెరిగింది. ఇక రాబోయే నాలుగు రోజులు చలి తీవ్రత మరింత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడటంతో.. శుక్ర, శనివారాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది అంటున్నారు. అలానే డిసెంబర్ 9 నుంచి మళ్లీ వర్షాలు పడే సూచనలు కనిపిస్తున్నాయని వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో రాత్రి ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయి. దిత్వా తుఫాను తర్వాత తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం పూర్తిగా మారిపోయింది. చాలా ప్రాంతాల్లో పగటిపూట ఆకాశం మేఘావృతమై ఉంటుంది. ఇక గురువారం నుంచి 5 రోజులు రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఇప్పటికే ప్రకటించింది. ఇదిలా ఉంటే తమిళనాడు-పుదుచ్చేరి తీరాల సమీపంలో బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర అల్పపీడనం ప్రస్తుతం బలహీనపడిందని వాతావరణ శాఖ ప్రకటించింది. అయితే దీని ప్రభావంతో రాష్ట్రం మీద రెండు రకాల ప్రభావాలు ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అల్పపీడనం బలహీన పడటంతో.. శుక్ర, శని వారాల్లో తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని వాతావరణం కేంద్రం తేలిపింది. వచ్చే వారం అంటే డిసెంబర్ 9వ తేదీ నుంచి 2 రోజులపాటూ ఏపీ, తెలంగాణలో మళ్లీ వర్షాలు పడే సూచనలు కనిపిస్తున్నాయని ప్రకటించారు.వర్షాల సంగతి అలా ఉంచితే.. శుక్రవారం నుంచి తెలంగాణ వ్యాప్తంగా రాత్రి పూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇప్పటికే రాష్ట్రంలో చలి ప్రభావం విపరీతంగా పెరిగింది. ఇక ఇవాళ్టి నుంచి గాలిలో తేమ తగ్గడం వల్ల చలిగాలుల తీవ్రత మరింత పెరుగుతుందని.. మరో మూడు రోజుల పాటు రాష్ట్రం గజగజ వణకాల్సిందే అని వాతావరణ కేంద్రం వెల్లడించింది. అలానే భారత వాతావరణ శాఖ ప్రకారం ఇవాళ తెలుగు రాష్ట్రాలకు ఎలాంటి వర్ష సూచన, పిడుగుల పడే అవకాశం లేదు.పగటి పూట ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని వాతావరణ కేంద్ర ప్రకటించింది. ఇక తెలంగాణలో ఇవాళ పగటి పూట 28 డిగ్రీల సెల్సియస్, రాత్రివేళ 18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవుతుందని వెల్లడించింది. ఉదయం పూట మంచు విపరీతంగా కురుస్తోంది. దీంతో ప్రయాణాలు చేసే వారు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. అలానే రైతులు పండించిన పంటను పొలాల నుంచి త్వరగా తరలించుకోవడం మంచిదని.. వాతావణం ఎప్పుడు ఎలా మారుతుందో తెలియదు కాబట్టి ముందుగానే జాగ్రత్తపడటం మేలని అధికారులు సూచిస్తున్నారు.రాష్ట్రంలో చురుగ్గా వీస్తున్న ఈశాన్య గాలుల కారణంగా గురువారం నుంచి చలి తీవ్రత పెరిగింది. మరీ ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో చలి ఎక్కువగా ఉంటుంది. వృద్ధులు, పిల్లలు ఉన్న వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రయాణాలు చేసేవారు లేదా బయట పనులు ఉన్నవారు ఈ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సిద్ధమవ్వడం మేలు. మారుతున్న వాతావరణం కారణంగా రాష్ట్రంలో మళ్లీ వ్యాధుల విజృంభణ మొదలైంది. కనుక జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# బంపరాఫర్ అంటే ఇదీ.. 2 రాష్ట్రాల్లో ఓటుహక్కు, పోటీకి అవకాశం.. అదీ మన దగ్గరే..

హైదరాబాద్: తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల్లోని 12 వివాదాస్పద గ్రామాలకు సుప్రీంకోర్టు అరుదైన అవకాశం కల్పించింది. ఈ గ్రామస్తులకు రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కుతో పాటు, రెండు గ్రామ పంచాయతీలు, ఇద్దరు సర్పంచ్‌లు, రెండు రేషన్ కార్డులు లభిస్తాయి. అలానే వీరికి ముఖ్యమంత్రులు కూడా ఇద్దరు ఉంటారు. ఈ సరిహద్దు వివాదం పరిష్కారం అయ్యే వరకు ఈ ప్రత్యేక సౌకర్యం కొనసాగుతుంది. ఎన్నికల్లో ఓడిపోయినా మరో రాష్ట్రంలో పోటీ చేసే అవకాశం ఉంది.సాధారణంగా మన దేశంలో ఎవరికైనా ఏదో ఒకే ప్రాంతంలో ఓటు హక్కు ఉంటుంది. పుట్టిన ప్రాంతంలోనా.. లేదంటే వారు నివాసం ఉంటున్న చోటనా అనేది సదరు ఓటరు నిర్ణయించుకుంటారు. ఒకటికి మించి ఓట్లు ఉండకూడదు. ఆది చట్టరీత్యా నేరం. అయితే, ఇప్పుడు మనం చెప్పుకోబోయే గ్రామం మాత్రం చాలా ప్రత్యేకం. వీరికి రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉంది.. అలానే 2 రాష్ట్రాల్లో పోటీ చేసేందుకు కూడా అవకాశం ఉంది.స్వయంగా సుప్రీం కోర్టే వీరికి రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు కల్పించింది. ఏదో ఒక్క గ్రామానికి మాత్రమే ఇలాంటి సౌకర్యం కల్పించారనుకుంటే పొరపాటు. సుమారు 12 గ్రామాల ప్రజలకు ఈ డబుల్ బొనాంజా ఆఫర్ వర్తిసుంది. అలా ఎందుకనేది ఇప్పుడు తెలుసుకుందాం..రెండు చోట్ల ఓటు హక్కు కలిగిన ఆ గ్రామాలు ఏవంటే.. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కెరమెరి మండలంలో తెలంగాణ-మహారాష్ట్రల మధ్యలో ఉన్న అంతాపూర్, బోలాపటార్, పరందొలి, ముకదమ్‌గూడ పంచాయతీల పరిధిలోని గ్రామాలు. ఈ 12 వివాదాస్పద గ్రామాల ప్రజలకు సుప్రీంకోర్టు ఈ బంపరాఫర్ కల్పించింది. ఈ 12 గ్రామాలు మావంటే మావని.. రెండు రాష్ట్రాలు ఎప్పటి నుంచో వాదిస్తున్నాయి.ఈ వివాదం సంగతి కాసేపు పక్కన పెడితే ఈ గ్రామాల ప్రజలకు రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కుతో పాటు.. ఒకే గ్రామానికి 2 గ్రామ పంచాయతీలు, ఇద్దరు సర్పంచ్‌లు ఉంటారు. అలానే ఈ గ్రామాల ప్రజలకు 2 రేషన్ కార్డులు ఉంటాయి. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు వీరిని పరిపాలిస్తాయి. ఆఖరికి సీఎం, ఎమ్మెల్యేలు కూడా వీరికి ఇద్దరు ఉంటారు.వీరికి ఇలా రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు కల్పించే అంశం మీద గతంలో సుప్రీంకోర్టు కీలక సూచన చేసింది. వివాదం పరిష్కారం అయ్యే వరకు.. ఈ గ్రామాల ఓటర్ల పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు దేశంలో నిర్వహించే అన్ని ఎన్నికల్లో కూడా వీరు రెండు రాష్ట్రాల్లోనూ ఓట్లు వేసేలా అనుమతిచ్చింది. దీంతో దశాబ్దాల కిందటే అధికారులు వీరికి రెండు రాష్ట్రాల్లో ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. ఆ మేరకు వీరికి రెండు రాష్ట్రాల ఓటరు కార్డులు ఉన్నాయి.ప్రస్తుతం తెలంగాణలో పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న జరగనుంది. దీంతో అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఈ నాలుగు గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 3,456 మంది ఓటర్లు ఉన్నారు. వీరికి ఇప్పుడు తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశంతో పాటు ఓటు వేసేందుకు హక్కు కూడా ఉంది. అలానే ఇక్కడ ఓడిపోయిన అభ్యర్థులు.. కావాలంటో మరో నాలుగు నెలల్లో నిర్వహించబోయే మహారాష్ట్ర గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి మరో సారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చు. ఏది ఏమైనా ఈ గ్రామస్తులకున్న 1 o1 ఆఫర్ మాత్రం ఎన్నికల సమయంలో ప్రత్యేకంగా నిలుస్తుంది.




# నన్నే డబ్బులు అడుగుతారా.. మీ సంగతి చూస్తానంటూ రూ.లక్షల్లో టోకరా!



హైదరాబాద్: పోలీసు అధికారి భార్య కవితా రెడ్డి, బంగారం, గ్రానైట్ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టి అధిక వడ్డీ ఇస్తానని చెప్పి ఎంతోమందిని మోసం చేసింది. బాధితులు డబ్బులు అడిగితే బెదిరించింది. ఆటో డ్రైవర్ నుంచి రూ.30 లక్షలు తీసుకున్నట్లు సమాచారం. బాధితుడి ఫిర్యాదు మేరకు.. హయత్‌నగర్ పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నాగోల్‌లో బోటిక్ వ్యాపారం ప్రారంభించిన ఆమె ఎందరో వినియోగదారులను మోసం చేసినట్లు సమాచారం. కవితా రెడ్డి చేతిలో మోసపోయిన వారి సంఖ్య భారీగానే ఉంటుందని తెలుస్తోంది.ఆమె భర్త పోలీసుశాఖలో గౌరవప్రదమైన స్థానంలో ఉన్నాడు. మోసగాళ్లు, కేటుగాళ్ల నుంచి జనాలను కాపాడాల్సిన బాధ్యత ఆయన మీద ఉంది. ఆయన భార్య కుదిరితే జనాలకు మంచి చేయాలి. లేదంటే తన పని తాను చేసుకోవాలి. అంతే తప్ప.. భర్త పోలీసు అధికారి అని చెప్పి ఆ పవర్‌ను ఉపయోగించుకుని జనాలను ముంచ కూడదు. కాదని అలాంటి నేరాలకు పాల్పడితే.. ఇదిగో ఇప్పుడు చెప్పుకోబోయే మహిళకు ఎలాంటి పరిస్థితి కలిగిందే.. అంతకు మించే శిక్ష పడుతుంది.ఇప్పుడు మనం చెప్పుకొబోయే మహిళ పేరు కవితా రెడ్డి. ఆమె భర్త.. సూర్యాపేట జిల్లా, మునగాల సీఐగా విధులు నిర్వహిస్తున్నారు. భర్త పోలీసు పవర్‌ను అడ్డం పెట్టుకుని.. భార్య జనాలను బురిడి కొట్టించేందుకు రెడీ అయ్యింది. బంగారం, గ్రానైట్ వ్యాపారం.. ఒక్కసారి పెట్టుబడి పెడితే.. లక్షల్లో లాభాలు.. అధిక వడ్డీ అంటూ జనాలను నమ్మించింది. ఆమె సీఐ భార్య కావడంతో.. ఆమె మాటలు నమ్మిన జనాలు.. లక్షల రూపాయలు ఆమెకు సమర్పించుకున్నారు. రోజుల గడుస్తున్నా ఎలాంటి సమాచారం లేకపోవడంతో.. తమ డబ్బులు తమకు ఇవ్వాలని నిలదీశారు.అందుకు కవితా రెడ్డి వారి మీదనే రివర్స్ అయ్యింది. పైగా సీఐ భార్యను నన్నే డబ్బులు అడుగుతావా.. మీ సంగతి చెబుతాను అంటూ బెదిరింపులకు పాల్పడింది. బాధితులు హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు నాగోల్‌లో ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.కవితా రెడ్డి.. నాగోల్ ఏరియాలో బొటిక్ బిజినెస్ చేస్తూ ఉండేది. సీఐ భార్యగా అక్కడ పరిచయం పెంచుకుంది. ఆ తర్వాత తాను గోల్డ్, గ్రానైట్ బిజినెస్ చేస్తున్నాను.. పెట్టుబడి పెడితే అధిక వడ్డీ చెల్లిస్తానంటూ స్థానికులకు ఆశ చూపింది. ఆమె మాటలు నమ్మి మోసపోయిన వారిలో ముందు స్థానంలో ఉండేది ఓ ఆటో డ్రైవర్. ఇతగాడు ఏకంగా కవితా రెడ్డికి రూ.30 లక్షలు ఇచ్చినట్లు సమాచారం. తన డబ్బులు తిరిగి అడిగినందుకు సదరు ఆటో డ్రైవర్ మీదనే ఉల్టా బెదిరింపులకు దిగింది కవిత. సీఐ భార్యను నన్నే డబ్బులు అడుగుతావా అంటూ బెదిరించింది.దాంతో, బాధితుడు తన స్నేహితుడితో కలిసి.. కవితా రెడ్డి చేస్తోన్న మోసం గురించి పోలీసులకు తెలిపాడు. అతడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులురంగంలోకి దిగి నాగోల్‌లో ఉంటున్న కవితారెడ్డిని అరెస్ట్ చేశారు. కవితారెడ్డి బాధితులు చాలామంది ఉన్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటేగత కొంతకాలంగా నాగోల్ లో ఉంటూ స్నేహితురాలితో బొటిక్ బిజినెస్ చేస్తున్న కవితా రెడ్డి.. కష్టమర్లను సైతం మోసం చేసినట్లు గుర్తించారు పోలీసులు. ఇక్కడ మరో ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. కవితా రెడ్డి భర్త అయిన సీఐ గత కొంతకాలంగా ఆమెకు దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది.

# ఏపీ ప్రజలకు శుభవార్త.. ఆ భూముల్ని కూడా క్రమబద్ధీకరించుకోవచ్చు.. కీలక ఆదేశాలు




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో అనుమతి లేని లేఅవుట్లలోని స్థలాలకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఎల్ఆర్ఎస్-2025 పథకం ద్వారా 2025 జూన్ 30 లోపు రిజిస్టర్ అయిన ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవచ్చు. గడువులోగా ఫీజులు చెల్లించలేని గత ఎల్ఆర్ఎస్-2020 దరఖాస్తుదారుల 6,000 దరఖాస్తులను కూడా పరిష్కరించాలని నిర్ణయించారు. ఇది స్థల యజమానులకు గొప్ప ఉపశమనం. ఈ మేరకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో అనుమతి లేని లేఅవుట్లలో స్థలాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) కింద దరఖాస్తు చేసుకుని, నిర్ణీత గడువులోగా ఫీజులు చెల్లించలేకపోయిన వారు ఇప్పుడు నిరాశ చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్-2025 పథకం ద్వారా వారికి మరో అవకాశం కల్పించింది. ఈ పథకం ద్వారా, 2025 జూన్ 30వ తేదీకి ముందు రిజిస్ట్రేషన్ చేయించుకున్న ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవచ్చు. ఈ క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 2026 జనవరి 23. వీటితో పాటుగా తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వ కాలంలో ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్-2020 పథకం కింద పెండింగ్‌లో ఉన్న సుమారు 6,000 దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల ఎంతోమంది లబ్ధి పొందుతారు. అనుమతి లేని లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేసిన వారికి ఇది ఒక గొప్ప ఉపశమనం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. గతంలో ఎల్ఆర్ఎస్-2020 పథకం కింద ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఆగస్టు 31, 2019 లోపు రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లకు ఈ పథకం వర్తిస్తుందని ప్రకటించారు. అయితే, చాలామంది దరఖాస్తుదారులు గడువులోగా రుసుములు చెల్లించలేకపోయారు. అలాగే, అధికారులు అడిగిన పత్రాలను కూడా సమర్పించలేకపోయారు. దీంతో దాదాపు 6 వేల దరఖాస్తులు గడువు ముగిసిపోయాయని పక్కన పెట్టారు. గడువు పొడిగించి, తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవడానికి మరో అవకాశం ఇవ్వాలని అప్పట్లో ఎంతో మంది ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారు. కానీ, వాటికి ఫలితం దక్కలేదు. దీనివల్ల, ఆ ప్లాట్లలో ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి పట్టణ స్థానిక సంస్థలు అనుమతులు ఇవ్వడం లేదు. ఇప్పుడు, కూటమి ప్రభుత్వం కొనుగోలుదారుల సమస్యను గుర్తించింది. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు, పట్టణాభివృద్ధి సంస్థలు, పుర, నగరపాలక సంస్థల వైస్ ఛైర్మన్లు, కమిషనర్లు దరఖాస్తుదారులకు సమాచారం పంపుతున్నారు. వివాదాలు లేని, అర్హత కలిగిన అన్ని ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించే ప్రక్రియను చేపడుతు న్నారు. ఈ చర్యతో ఎన్నో ఏళ్లుగా ఇళ్ల నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న వారికి ఊరట లభించనుంది.ఇన్-ప్రిన్సిపల్ లేఅవుట్లలో ప్లాట్లను క్రమబద్ధీకరించడం చాలా సులభం. ఎల్ఆర్ఎస్-2020 కింద అనధికార లేఅవుట్లలో ప్లాట్లను క్రమబద్ధీకరించడానికి వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్కడ ఉన్న మొత్తం ప్లాట్ల ఆధారంగా 'ఇన్-ప్రిన్సిపల్' లేఅవుట్లను తయారు చేశారు. ఈ లేఅవుట్లను పట్టణ ప్రణాళిక అధికారులు అప్పట్లో సూత్రప్రాయంగా ఆమోదించారు. నిబంధనల ప్రకారం, ఈ లేఅవుట్లలో రోడ్లు, కాలువలు, పార్కుల కోసం స్థలాలను గుర్తించి, మిగిలిన ప్రాంతంలో ప్లాట్లను చూపిస్తారు. ఎల్ఆర్ఎస్-2020 కింద రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9 వేల ఇన్-ప్రిన్సిపల్ లేఅవుట్లను అధికారులు రూపొందించారు. ఈ లేఅవుట్లలో క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఇంకా మిగిలిపోయిన ప్లాట్ల యజమానులు ప్రస్తుత ఎల్ఆర్ఎస్‌లో నిర్ణీత ఫీజులు చెల్లించిన వెంటనే వారి ప్లాట్ల క్రమబద్ధీకరణ పూర్తవుతుంది.

# Why PM Modi picked a Fortuner for carpool with Putin? Theories behind it



The arrival of Russian President Vladimir Putin in Delhi, his first visit to India in four years, was no doubt high on optics. There was the red carpet welcome, Prime Minister Narendra Modi breaking protocol to greet him on the tarmac, a firm handshake, followed by a warm hug. The two leaders also travelled in the same car to the Prime Minister's residence for a private dinner. However, what caught the attention was PM Modi choosing a white Toyota Fortuner for the drive rather than his usual Range Rover.Was it a deliberate move to choose a Toyota Fortuner or just unintentional? While there has been no official reason, experts have floated several theories on why a Japanese-branded vehicle might have been chosen for the car diplomacy that the whole world had its eyes on. Moreover, the Fortuner Sigma 4 (MT) had a Maharashtra number plate.Experts and geopolitical commentators theorised that the Fortuner, manufactured by the Japanese automaker Toyota, was deliberately chosen rather than any European brand to send a message to the West at a time when both India and Russia have come under pressure over the Ukraine war. The Foruner is indigenously manufactured as well. Presently, the Prime Minister's official vehicles include a Range Rover and a Mercedes-Maybach S650 Guard. The Range Rover, even though owned by Tata Motors, is made in the UK. On the other hand, Mercedes-Benz is a German automotive brand. Both the UK and Germany have imposed wide-ranging sanctions against Russia over the Ukraine war, which is on the cusp of entering its fourth year, and have been at the forefront of supporting Kyiv with arms and ammunition.Thus, in such a scenario, Putin travelling in any European-branded vehicle would have been bad optics. Symbolically, as the two leaders headed to the Prime Minister's residence in the Toyota Fortuner, PM Modi's Range Rover and Putin's Aurus Senat followed the white Fortuner.However, sources said the Fortuner was chosen primarily for its seating configuration. The Prime Minister's Range Rover lacks a third row, making it unsuitable for accommodating the interpreters along with the two leaders.The Toyota Fortuner has an additional row. Sources said the interpreters were already seated in the vehicle before PM Modi and Putin boarded, and the security teams of both countries cleared the choice of car.It did not, however, stop social media users and experts from giving their two cents on the 'Fortuner diplomacy'. "A message to the West," tweeted defence analyst Colonel Rohit Dev.Even BJP spokesperson Shehzad Poonawalla posted a cryptic remark. "Both jumped into PM's Fortuner (yes, the legendary Toyota Fortuner! Smart people will know why)," he tweeted.Another posted, "By selecting a non-European Japanese brand, the move avoids Western manufacturers targeted by Russian sanctions." "Toyota, being an Asian brand, I think they avoided anything European," a third tweeted.While we may never know the official reason behind the move, it exemplifies how optics and symbolic steps in diplomacy play a crucial role in shaping international opinion.

## Shocker: Big Companies Steeply Drop Indian H1B Hiring




The big companies associated with the United States are starting to show a steep drop in hiring Indian H1B visa holders as the trend is becoming alarming for everyone involved.The number of H1B visa approvals for new jobs at major Indian IT companies has seen a sharp fall, dropping by nearly 70 percent since FY 2015. This shows a big change in the U.S. tech job market. In FY 2025, the top seven Indian IT firms together received only 4573 H1B approvals for new employment, which is 37 percent lower than FY 2024.This is also the lowest number in the last ten years. The rankings changed completely this year, with Amazon, Meta, Microsoft, and Google taking the top four spots for new H1B approvals. These companies are hiring more foreign graduates from American universities, especially to support their growing work in AI.Among Indian companies, TCS remained the only major player in the top list, getting 846 approvals in FY 2025, compared to 1452 the previous year. Only three Indian IT firms made it into the top twenty five employers for new H1B petitions.Denial rates for extensions stayed low overall, but some Indian firms faced higher rejection rates for new applications, such as HCL America at six percent and LTIMindtree at five percent.The shift is happening due to business changes, AI focused hiring, policy scrutiny, and professionals exploring other immigration options.

# IndiGo flight chaos: Centre eases duty rules, urges pilots to cooperate

The aviation regulator rolled back a key provision of the new crew rostering norms and granted IndiGo a one-time exemption from pilot night duty rules till February 10 as India's biggest budget carrier continued to grapple with flight disruptions for the third consecutive day. With IndiGo cancelling over 700 flights on Friday and utter chaos in airports, the Directorate General of Civil Aviation (DGCA) withdrew the provision that prevented airlines from counting leaves of crew and pilots as weekly rest.In its order, which will be effective immediately, the DGCA referred to its earlier communication that stated that "no leave shall be substituted for weekly rest". The aviation regulator said the clause, part of the revised Flight Duty Time Limitations (FDTL), had been withdrawn for all airlines following their request. The revised FDTL rules, aimed at reducing crew and pilot fatigue, kicked in from November 1."In view of the ongoing operational disruptions and representations received from various airlines regarding the need to ensure continuity and stability of operations, it has been considered necessary to review the said provision," the DGCA said.The partial relaxation of the Flight Duty Time Limitations (FDTL) is expected to provide airlines, especially IndiGo, with additional roster flexibility at a time when crew shortages have hit the operations of India's biggest budget carrier.The order comes amid protests by pilot associations, with the DGCA appealing to the bodies to help stabilise operations and prevent further passenger inconvenience.Hundreds of IndiGo flights have been cancelled or delayed across key airports over the past few days, affecting thousands of fliers. All IndiGo domestic flights departing Delhi have been cancelled till midnight, while those in Chennai have been cancelled till 6 pm. It has led to a ripple effect, with airfares between key metro cities soaring to unprecedented levels.The primary reason for the disruption at IndiGo, which accounts for over 60% of domestic passenger traffic, has been crew shortages in the wake of the implementation of the new FDTL




norms.Under the new FDTL rules, the weekly rest period for pilots has been increased to 48 hours from 36 and night landings have been limited to two from six earlier. The new rules have also extended the definition of night hours by an hour. This is learnt to have impacted IndiGo's crew rostering and imposed additional constraints.Several experts and pilot bodies, however, have claimed that it was an effort by airlines like IndiGo to pressurise the regulator to dilute the FDTL norms despite being given a two-year preparatory window.Echoing the sentiment, Rajya Sabha MP Priyanka Chaturvedi lashed out at the DGCA for allowing IndiGo to arm-twist it by literally holding the "passengers and the government hostage"."So, the airline has managed to arm-twist the DGCA into submission and withdrawal of instructions regarding weekly rest! What a pathetically helpless and shameful retraction by the DGCA to airlines that have held not just the passengers but the government hostage," Chaturvedi tweeted.The Airline Pilots Association of India said the flight disruptions by IndiGo might have been artificially created. "These flight disruptions are artificially created by airlines to put pressure on the DGCA," association president Captain Sam Thomas said.

# ChatGPT Code Red Trending: Here's Why!




For the last couple of years, which ChatGPT has been the most used, AI chatbot across the globe, and the trend is not likely to slowdown in the future. It appears that ChatGPT is coming up with a significant new update and let us have a look into the same.Since last night, the term ChatGPT code red has been trading on social media, and this has a lot to do with the kind of new update that is coming up from this leading AI chatbot.According to the latest reports, the chief of open AI, which powers the ChatGPT model, Sam Altman Has issued a new code red to the working employees at the company.Altman is pausing ads, AI agents and Pulse to reallocate people and compute into fixing and upgrading ChatGPT as competition from Google and others intensifies.One of the crucial development in this new model could be the mew reasoning model vs Google's Gemini 3. OpenAI plans to ship a new reasoning model next week that it says scores ahead of Google's Gemini 3 in internal tests, powering features like Thinking mode and Deep Research.It is evident that the chief of ChatGPT is very determined to make sure that the AI model is for more advanced with technical advance measures that are being taken now.With Google also launching a strong competitor in the form of Gemini, it appears that ChatGPT is now on a mission to make sure that they continue the position of the number 1 AI model in the world.

# Telugu Lady-Son Murdered In US: FBI's $50,000 Offer




As we had been extensively reporting for the past few days, the number of shocking crimes against the Indian community in the United States has been on constant rise. It has reached a new high point after an Indian lady was recently murdered in the United States and the FBI has ordered a new offer.The FBI has announced a reward of fifty thousand dollars for information that can help locate an Indian national accused of murdering an Andhra woman and her young son in New Jersey.This tragic incident happened in March 2017, when the woman and her six year old child were found dead in their home. The suspect, who was known to the family through work, reportedly left the United States and returned to India a few months after the crime. For years, the case remained unsolved because investigators lacked solid evidence to link him directly to the murders.The breakthrough came when a small drop of blood recovered from the crime scene was recently tested with advanced DNA technology. The results matched the suspect.Investigators also examined a laptop that once belonged to him, which helped them strengthen the case and officially confirm his involvement. With this new evidence, authorities renewed their search and issued a fresh appeal to the public.The FBI is now working closely with Indian agencies to trace the suspect and begin the extradition process. The families affected by the crime have been waiting many years for justice, and the new progress has brought fresh hope that the accused will finally be captured and brought before the court.

# AI Robots As CEOs: What's Happening In Job Marker?



The emergence of artificial intelligence and the subsequent robotic culture has started to show its effect on the job industry already with several companies firing human workforces.A new viral video from the UAE has sparked debate about the future of jobs after it showed an humanoid robot acting like a CEO and interviewing people. In the clip, the robot confidently claims that it can learn complex laws within seconds, finish tasks faster than any human, and even "take jobs before lunch."The video quickly spread across social media, creating anxiety about whether such advanced machines could soon replace office workers, managers, and other roles once considered completely safe.Many viewers initially found the clip funny, but the message it delivers is serious. It highlights how fast artificial intelligence and robotics are growing in capability and how businesses worldwide are already exploring automation to improve speed, accuracy, and cost efficiency.In the UAE especially, several companies have started using AI agents for customer support, auditing work, scheduling, and basic decision making.Videos of robots walking on Dubai streets have also added to the public's curiosity and concern. While experts say that AI can handle repetitive or rule-based tasks extremely well, they also note that human judgement, creativity, and emotional understanding remain irreplaceable.The viral robot CEO video ultimately serves as a reminder that workers must adapt, upskill, and stay prepared for rapid technological change.


# What's Wrong With H1B Visas These Days? Veteran Explains




The volume of the population that is aiming for the H1B visa from the United States has been on a constant rise. Now, here's what a veteran of the craft has to say on this matter.A former U.S. visa officer recently stated that there is "something badly wrong" with the H1B visa system, arguing that the programme has drifted far from its original purpose. He explained that during his time interviewing applicants, many candidates did not appear to be highly specialised professionals.Instead, they seemed like average graduates who were being brought to the United States to fill roles that did not necessarily require advanced or rare skills. He believes this weakens the fairness of the system and raises questions about why companies prefer international workers when equally capable American workers are available.He also highlighted how some companies use the H1B route to hire workers at lower wages, which reduces opportunities for local talent. Over the years, investigations and audits have revealed several issues in the H1B space, including underpayment, fake job descriptions, misuse of job classifications, and failure to follow proper visa rules.In some cases, workers have even reported unfair treatment and pressure from employers who take advantage of their visa dependency.Overall, the criticism points to a system that is not functioning as intended. Instead of focusing on highly skilled talent, the programme is often used to meet low cost labour needs, creating long term concerns for both American workers and genuine skilled migrants.


# Another Shocker: US Reduces Work Permit Duration!

It appears that the Trump ministration in the United States is doing everything in their power to suppress the immigration working population of the country.The United States has introduced a major change to its work permit system that affects thousands of immigrants. The validity of Employment Authorization Documents has been reduced from five years to eighteen months.This new rule applies to refugees, asylum applicants, and several other categories of immigrants who depend on work permits while waiting for long term decisions on their status. It also covers both fresh applications and renewals that are filed from the date the rule came into effect.In some categories, the validity may be even shorter and




limited to the period of authorized stay. This includes people with Temporary Protected Status, certain parole categories, and spouses of entrepreneur parole holders.The government says the change is meant to allow more frequent security checks and closer review of each case as part of a broader tightening of immigration procedures.However, many immigrant communities fear the consequences. Shorter validity means more frequent renewals, more paperwork, and longer waiting periods during which jobs may be at risk.It can increase pressure on processing centers that are already struggling with heavy backlogs. Employers also worry that the instability caused by frequent renewals may affect workforce planning. Overall, the decision has raised serious concerns about uncertainty and added stress for immigrant workers.







## విశాఖ మ్యాచ్ లో ఆ ముగ్గురు ఔట్, వీరు ఇన్: రో-కో కు కలిసొచ్చిన గ్రౌండ్..!




విశాఖ క్రికెట్ మేనియా కనిపిస్తోంది. మూడో వన్డే కోసం క్షణాల్లో టికెట్ల అమ్మకాలు పూర్తయ్యాయి. రోహిత్ – కోహ్లీ కాంబో కోసం ప్రేక్షకులు వేచి చూస్తున్నారు. కోహ్లీ వరుస సెంచరీలతో విశాఖ వన్డే పై అంచనాలు పెరుగుతున్నాయి. విశాఖ కోహ్లీకి కలిసొచ్చే గ్రౌండ్. మంచి రికార్డులు ఉన్నాయి. కాగా, రెండు జట్లు ప్రాక్టీసు మొదలు పెట్టాయి. సిరీస్ డిసైడర్ గా నిలిచే మ్యాచ్ కావటంతో మరింతగా ఆసక్తి నెలకొంది. సాగర తీరాన మరోసారి బౌండరీల హెూరు ఖాయంగా కనిపిస్తోంది. ఇక, ఈ మ్యాచ్ కోసం టీమిండియాలో ముగ్గురిని తప్పించి.. వారి స్థానంలో మరో ముగ్గురికి అవకాశం దక్కనుంది.విశాఖ కేంద్రంగా శనివారం జరిగే భారత్ – సౌతాఫ్రికా మ్యాచ్ కు భారీ స్పందన కనిపిస్తోంది. భారత్ స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ బరిలో దిగుతుండడంతో స్టేడియం కిక్కిరిసిపోనుంది. ఇక ఈ క్రమంలోనే ఈ మ్యాచ్?కు టికెట్లు హాట్?కేకుల్లా అమ్ముడయ్యాయి. సాధారణంగా భారత్?లో క్రికెట్ మ్యాచ్?కు ఉండే క్రేజ్ వేరు. అందులోనూ విరాట్ కోహ్లీ అడుతున్నాడంటే మ్యాచ్ స్టేడియంలో చూడాల్సిందే అని అనుకునే ఫ్యాన్స్ వేలల్లో ఉంటారు. అలాగే చిన్న బ్రేక్ తర్వాత విరాట్ ఈ సిరీస్?లో ఆడుతున్నాడు. తొలి రెండు వన్డేల్లోనూ రెండు సెంచరీలు బాది ఊపుమీద కనిపిస్తున్నాడు. దీంతో విశాఖ వన్డేకు భారీ క్రేజ్ ఏర్పడింది. నిమిషాల్లోనే టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. ఈ మేరకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వర్గాలు వెల్లడించాయి.రాంచి వన్డేలో విరాట్ సెంచరీ బాదిన తర్వాత టికెట్ అమ్మాకాల్లో జోరు పెరిగింది. అయితే ఈ మ్యాచ్ కు సంబంధించి టికెట్లను ఏసీఏ పలు విడతల్లో టికెట్ అమ్మకాలు జరిపింది. ఈ నేపథ్యంలోనే నవంబర్ 28న తొలి విడతగా టికెట్ సేల్ ప్రారంభించింది. అయితే ఈ విడతలో టికెట్ అమ్మకాలు అనుకున్న స్థాయిలో జరగలేదట. చాలా వరకు మిగిలిపోయాయట. అయితే నవంబర్ 30న రాంచీలో విరాట్ సెంచరీతో అదరగొట్టిన తర్వాత, విశాఖ వన్డే టికెట్ సేల్స్ జోరు పెరిగింది.డిసెంబర్ 01, 03న మరోసారి ఆన్?లైన్?లో టికెట్లు విక్రయానికి అందుబాటులోకి రాగా, అప్పుడు నిమిషాల్లోనే అన్ని అమ్ముడయ్యాయి. నిమిషాల్లో సోల్డ్ ఔట్ అయినట్లు తెలిపారు. ఇందులో రూ.1200 నుంచి రూ.18000 వేల రేంజ్?లో టికెట్లు ఉన్నాయి. ఈ గ్రౌండ్ లో కోహ్లీ ఇప్పటిదాకా 7 వన్డే మ్యాచ్?లు ఆడాడు. ఇందులో 97.83 యావరేజ్?తో విరాట్ మూడు సెంచరీ నమోదు చేశాడు. వాటితోపాటు ఓ మ్యాచ్?లో 99 పరుగులు, ఇంకొక వన్డేలో 65 రన్స్ స్కోర్ చేశాడు. దీంతో.. ఇప్పుడు రో- కో మేనియా తో మ్యాచ్ కోసం అభిమానులు వేచి చూస్తున్నారు. కాగా, తొలి రెండు మ్యాచ్ ల్లో విఫలమైన జైశ్వాల్, ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్ ను తప్పించి వారి స్థానంలో జురెల్, నితీష్, తిలక్‌ను తీసుకోనున్నారు.

## చరిత్ర సృష్టించిన జో రూట్.. ఇంగ్లండ్ భారీ స్కోర్!

ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోరూట్ చరిత్ర సృష్టించాడు. యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న పింక్ బాల్ రెండో టెస్ట్‌లో అజేయ శతకంతో చెలరేగాడు. ఆస్ట్రేలియా గడ్డపై జోరూట్‌కు ఇదే తొలి శతకం కావడం గమనార్హం. టెస్ట్‌ల్లో ఇప్పటి వరకు 40 శతకాలు సాధించిన జోరూట్.. ఆస్ట్రేలియాపై మూడెంకల స్కోర్ అందుకునేందుకు ఇన్నాళ్లు నిరీక్షించాడు.కెరీర్‌లో లోటుగా మారిన ఈ సెంచరీని సాధించేందుకు జోరూట్‌కు తాజా పర్యటనలో మూడు ఇన్నింగ్స్‌ల సమయం పట్టింది. తొలి టెస్ట్‌లో దారుణంగా విఫలమైన జోరూట్.. పింక్ బాల్ టెస్ట్‌లో తన ట్రేడ్ మార్క్ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. మిచెల్ స్టార్క్ ధాటికి ఆదిలోనే బెన్ డకెట్, ఓలీ పోప్ డకౌటవ్వగా.. జాక్ క్రాలీ(76)తో కలిసి జోరూట్ జట్టును ఆదుకున్నాడు. మూడో వికెట్‌కు 107 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. జాక్ క్రాలీ వెనుదిరిగినా.. హ్యారీ బ్రూక్(31), బెన్ స్టోక్స్(19), విల్ జాక్స్(19), జోఫ్రా ఆర్చర్(32 బ్యాటింగ్)ల సాయంతో విలువైన భాగస్వామ్యాలను నెలకొల్పాడు.ఈ క్రమంలో 83 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న జోరూట్.. 181 బంతుల్లో శతకాన్ని పూర్తి చేశాడు. ఈ భారీ ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియా గడ్డపై 1000 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. ఇప్పటి వరకు ఆసీస్ గడ్డపై 30 ఇన్నింగ్స్‌లు ఆడిన జోరూట్ 1006 పరుగులు చేశాడు. ఇందులో తాజా సెంచరీతో పాటు 9 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో జోరూట్‌కు ఇది 22వ సెంచరీ. ఇప్పటికే ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న జోరూట్.. తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. మరే బ్యాటర్ కూడా అతనికి దరిదాపుల్లో లేడు. డబ్ల్యూటీసీ చరిత్రలో 129 ఇన్నింగ్స్‌లు ఆడిన జోరూట్ 22 శతకాలు చేయగా.. స్టీవ్ స్మిత్ 13, మార్నస్ లబుషేన్ 11, కేన్ విలియమ్సన్ 11, శుభ్‌మన్ గిల్ 10 సెంచరీలతో తర్వాతి స్థానంలో నిలిచారు.అంతర్జాతీయ క్రికెట్‌లో ఇంగ్లండ్ తరఫున అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్ల జాబితాలో జోరూట్(59లి) అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. అలిస్టర్ కుక్(38), కెవిన్ పీటర్సన్(32), గ్రహమ్ కోచ్(28), ఆండ్రూ స్ట్రాస్(27) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలతో సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉండగా.. విరాట్ కోహ్లీ(84), రికీ పాంటింగ్(71), కుమార సంగక్కర(63), జాక్వాస్ కల్లీస్(62), జోరూట్(59లి) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

## ఆంధ్రా కింగ్ తాలూకా.. పోతినేనికి వచ్చిందెంత?




ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని రీసెంట్ గా ఆంధ్రా కింగ్ తాలూకా మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. కొంతకాలంగా సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న రామ్.. గత వారమే థియేటర్స్ లోకి ఆ సినిమాతో వచ్చారు. తన నటనతో అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్యంగా కొన్ని సీన్స్ లో ఫిదా చేశారు.అయితే ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాకు పాజిటివ్ రివ్యూస్, టాక్ వచ్చినప్పటికీ.. రామ్ పోతినేనికి మాత్రం ఆశించిన స్థాయిలో హిట్ మాత్రం అందలేదని చెప్పాలి. ఎందుకంటే బాక్సాఫీస్ వద్ద మూవీ అనుకున్న రేంజ్ లో వసూళ్లు రాబట్టలేదు. రిలీజ్ అయ్యి వారం అవ్వగా.. మోస్తరుగానే కలెక్షన్స్ ను సాధించినట్లు తెలుస్తోంది.ఇప్పుడు అఖండ–2 వాయిదా పడడంతో కొంత వసూళ్లు పెరిగే అవకాశం ఉంది. అయితే ఇప్పుడు రామ్ కు సినిమా ద్వారా ఎంత వచ్చిందోనని ఇప్పుడు సినీ ప్రియులు, నెటిజన్లు డిస్కస్ చేసుకుంటున్నారు. ఆంధ్రా కింగ్ తాలూకా మూవీకి గాను రామ్.. రెమ్యునరేషన్ గా రూ.2.5 కోట్లు అందుకున్నట్లు టాక్ వినిపిస్తోంది.దీంతోపాటు ఆయన నైజాంతోపాటు గుంటూరు సినిమా థియేట్రికల్ రైట్స్ ను సొంతం చేసుకున్నారట. దీంతో అక్కడ వచ్చిన కలెక్షన్లు.. ఆయనకు అందుతాయి. నైజాం ఏరియా ద్వారా రామ్ కు రూ.2 కోట్లకు పైగా వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. దాదాపు రూ.40– 50 లక్షల వరకు గుంటూరు ఏరియా తెచ్చిపెట్టిందని ప్రచారం జరుగుతోంది.అలా మొత్తం కలిపి ఆంధ్రా కింగ్ తాలూకా మూవీకి దాదాపు రూ.5 కోట్ల వరకు వచ్చి ఉంటుందని ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ఇందులో నిజమెంతో మాత్రం క్లారిటీ లేదు. కేవలం వార్తలు వైరల్ గా మారాయి అంతే. సినిమా అనుకున్న స్థాయిలో వసూళ్లు రాబట్టి ఉంటే.. రామ్ కు ఇంకా ఎక్కువ వచ్చేదని అంటున్నారు నెటిజన్లు.అయితే ఆంధ్ర కింగ్ తాలూకా తర్వాత రామ్ కొత్త దర్శకుడు కిషోర్ తో వర్క్ చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రతిష్టాత్మక ఆర్కా మీడియా వర్క్స్ బ్యానర్ పై కిషోర్.. విభిన్నమైన హారర్ థ్రిల్లర్ తీయనున్నారని సమాచారం. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతుండగా.. ఇప్పటికే రామ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని వినికిడి. అన్ని అనుకున్నట్లు జరిగితే వచ్చే ఏడాది ప్రారంభంలో షూటింగ్ మొదలయ్యే అవకాశం ఉందని టాక్.

## 'దేవర' స్టార్ తలతిక్క నిర్ణయమా?



బాలీవుడ్ లో స్టార్ హీరోలు సైతం సక్సెస్ దక్కించుకోవడానికి కింద మీద పడుతున్నారు. ఒకప్పుడు వందల కోట్ల రూపాయల వసూళ్లను చూసిన హీరోలు ఇప్పుడు మినిమం తమ సినిమాలకు ఖర్చు చేసిన పదుల కోట్ల బడ్జెట్ని వెనక్కి తీసుకురావడానికి కింద మీద పడాల్సిన పరిస్థితి కనపడుతుంది. ఇలాంటి సమయంలో సీనియర్ హీరోలు, సెకండ్ గ్రేడ్ హీరోలు వచ్చిన అవకాశాలను చేసుకుంటూ పోవాలి తప్ప ఆ సినిమానే చేస్తా... ఈ పాత్రను మాత్రమే చేస్తా అంటే కెరియర్ కతం అవుతుంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. విశ్లేషకులు చెబుతున్న దాని ప్రకారం బాలీవుడ్లో నటీనటులు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు సొంతం చేసుకున్న హీరో హీరోయిన్స్ కూడా ఇప్పుడు ఏం చేయాలో పాలు పోక వచ్చిన అవకాశాలను చేస్తూ కెరియర్లో ముందుకు సాగుతున్నారు. గతంలో మాదిరిగా మంచి సినిమాలు మంచి పాత్రలు కావాలి అని కోరుకుంటున్న వారు చాలా తక్కువ మంది ఉన్నారు. అందుకు బాలీవుడ్ లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులే కారణం అంటూ స్వయంగా సీనియర్ బాలీవుడ్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి సమయంలో ఫామ్ కోల్పోయి సతమతం అవుతున్న సీనియర్ నటుడు, దేవర స్టార్ సైఫ్ అలీ ఖాన్ ఆశ్చర్యకరంగా ఒక సినిమాను షూటింగ్ ముందు వదులుకోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కొన్ని నెలల క్రితం ఆ సినిమా షూటింగ్ పూజా కార్యక్రమాలు ప్రారంభం అయ్యి, కొంతమేరకు షూటింగ్ కూడా జరిగిందని హిందీ మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతుంది. ఇలాంటి సమయంలో ఆ సినిమా నుంచి సైఫ్ అలీ ఖాన్ తప్పించుకున్నాడు, తప్పుకున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి. స్నేహ తౌరాణి దర్శకత్వంలో ప్రారంభమైన ఈ సినిమా షూటింగ్ లో సైఫ్ అలీ ఖాన్ పాల్గొనాల్సి ఉండగా ఆయన స్థానంలో సన్నీ కౌశల్ దిగడంతో యూనిట్ సభ్యులు సైతం మొదట షాక్ అయ్యారు. సైఫ్ అలీఖాన్ ఈ పాత్రకి తాను సెట్ కాను అని భావించడం వల్లే తప్పుకున్నాడని, దీనిలో పెద్దగా తప్పు వెతకాల్సిన అవసరం లేదని కొందరు అంటున్నారు కానీ బాలీవుడ్ వర్గాలకు చెందిన వారు మాత్రం సైఫ్ అలీ ఖాన్ ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ఇలాంటి సినిమా అవకాశాలను వదులుకోవడం ఎంత మాత్రం కరెక్ట్ కాదని సూచిస్తున్నారు.స్నేహ తౌరాణి ప్రముఖ నిర్మాత రమేష్ తౌరాణి కూతురు అనే విషయం తెలిసిందే . ఆమె 2000 సంవత్సరంలో దర్శకురాలిగా సినిమాను చేసింది, ఆ సినిమా ఆశించిన మేరకు కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకోలేకపోయింది. అయినప్పటికీ దర్శకురాలిగా ప్రతిభ ఉన్నది అనిపించింది. ఆ సమయంలో స్నేహ భాంగ్రా పా లే సినిమాతో యూత్ ను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ఆ సినిమాలో సన్నీ కౌశల్, రుక్సార్ థిల్లాన్ నటించారు. దర్శకురాలిగా పరిచయం కాకముందు నుండే స్నేహ కొరియోగ్రాఫర్ గా పలు సినిమాలకు, అసిస్టెంట్ డైరెక్టర్గా పనిచేసింది. సినిమాలకు మాత్రమే కాకుండా కమర్షియల్ యాడ్స్ కి ఈమె వర్క్ చేయడం జరిగింది. అంతేకాకుండా మ్యూజిక్ వీడియోలు ఈమె రూపొందించింది. ఇలా తనకు మ్యూజిక్ డాన్స్ పట్ల ఉన్న అభిరుచిని కనబరుస్తూ ఇండస్ట్రీలో కొనసాగుతూ వస్తోంది. స్నేహ కాస్త గ్యాప్ తీసుకొని తన దర్శకత్వంలో రెండో సినిమాను మొదలు పెట్టింది. సైఫ్ అలీ ఖాన్ తో అనుకున్న ఈ సినిమా కాస్త ఆయన తప్పుకోవడంతో మరోసారి తన మొదటి సినిమా హీరో సన్నీ కౌశల్ తో చేసేందుకు రెడీ అయ్యింది. సైఫ్ అలీ ఖాన్ తప్పుకున్న ఈ సినిమా ఆపేది లేదని ఆమె సన్నిహితుల వద్ద చెప్పుకొచ్చినట్లు సమాచారం.ఈ సినిమా ను సైఫ్ అలీ ఖాన్ వదిలేయడం వల్ల కెరీర్ కి పెద్ద డ్యామేజ్ అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సైఫ్ అలీ ఖాన్ కెరియర్లో అత్యంత కీలకమైన రేస్, బూత్ పోలీస్ వంటి సినిమాలను రమేష్ తౌరాణి నిర్మించిన విషయం తెలిసిందే. ఆ సినిమాలకు సీక్వెల్స్ చేయాలని రమేష్ తౌరాణి చాలాకాలంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. అందుకోసం ఇప్పటికే స్క్రిప్ట్ పనులు మొదలు పెట్టించాడు. కానీ తన కూతురు సినిమా నుండి సైఫ్ అలీ ఖాన్ బయటకు వచ్చేయడంతో ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. సైఫ్ కెరియర్ స%శీ%దగ్గంలో ఉన్న సమయంలో రమేష్ తౌరాణి అవకాశం ఇచ్చాడు. ఇప్పుడు తన కూతురు సినిమా నుండి సైఫ్ అలీ ఖాన్ హఠాత్తుగా బయటకు వెళ్లిపోవడంతో ఆయన ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం అందుతుంది. అదే నిజమైతే ముందు ముందు సైఫ్ అలీఖాన్ తో తీయాలి అనుకున్న సీక్వెల్స్ ప్రయత్నాలను ఆయన ఆపివేసే అవకాశాలున్నాయి. అదే జరిగితే సైఫ్ కెరీర్ కి పెద్ద దెబ్బ అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అందుకే చాలామంది స్నేహ తౌరాణి సినిమా నుండి సైఫ్ అలీ ఖాన్ తప్పుకోవడం అనేది పెద్ద తలతిక్క నిర్ణయం అంటూ విమర్శలు చేస్తున్నారు. ఆయన మాత్రం తన నిర్ణయాన్ని సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నాడు.

## మెగా అల్లుడికి టచ్‌లోకి వెళ్లిన ప్రవీణ్ సత్తారు!



మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ సినిమా రిలీజ్ అయి రెండు సంవ్సతరాలు సమీపిస్తుంది. ఆదికేశవ ఫ్లాప్ తర్వాత వైష్ణవ్ మళ్లీ తెరపై కనిపించలేదు. %-%కొండపొలం%-, -%రంగ రంగ వైభవం%-, -%ఆదికేశవ%-% కూడా ఫ్లాప్ అవ్వడంతో మార్కె ట్ పై ప్రభావం పడింది. దీంతో కొత్త సినిమా విషయంలో డైలమాలో పడ్డాడు. ఆ డైలమా ఏ రేంజ్ లో సాగించాడంటే ఏకంగా రెండేళ్లు కాలం వెళ్లదీసాడు. వింటోన్న కథలు ఏవీ నచ్చకపోవడం..నచ్చిన కథల్లో తాను సెట్ అవ్వకపోవడంతో రెండేళ్లు వృద్ధాగా పోయింది. కొడితే హిట్ కంటెంట్ తోనే రావాలని వైష్ణవ్ ఎంత స్ట్రాంగ్ గా ఉన్నాడు.కానీ ఆ తర్వాత దీనిపై ఎలాంటి అప్ డేట్ లేదు. తాజాగా ఈ వరుసలో ప్రవీణ్ సత్తారు చేరాడు. ఇటీవలే ప్రవణ్ కూడా వైష్ణవ్ కి రెండు గంటల పాటు ఓ స్టోరీ వినిపించాడుట. మరి వైష్ణవ్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ వచ్చిందన్నది తెలియదు గానీ ప్రవీణ్ మాత్రం నెరేట్ చేసినట్లు తెలుస్తోంది. ప్రవీణ్ రెండేళ్లగా ఖాళీగా ఉంటోన్న సంగతి తెలిసిందే. చివరిగా మెగా వారసుడు వరుణ్ తేజ్ హీరోగా %-%గాండీవధారి అర్జున%-% అనే యాక్షన్ థ్రిల్లర్ ని తెరకెక్కించాడు.భారీ అంచనాల మధ్య రూపొందింది. కానీ రిలీజ్ తర్వాత ఫలితం తారుమారైంది. అటుపై ప్రవీణ్ నుంచి మరో సినిమా రాలేదు. ఈ నేపథ్యంలో తాజాగా మెగా కాంపౌండ్ హీరోని అప్రోచ్ అవ్వడం ఆసక్తికరం. మేకర్ గా ప్రవీణ్ కి మంచి గుర్తింపు ఉంది. డీసెంట్ స్టోరీలతో పాటు, బోల్డ్ అటెంప్ట్స్ చేసాడు. %-%పీఎస్ వీ గరుడ%-% లాంటి యాక్షన్ సినిమా చేసాడు. ఆ సినిమా మేకింగ్ తోనే వరుణ్ తో ఛాన్స్ అందుకోగలిగాడు. మరి వైష్ణవ్ కి ఎలాంటి స్టోరీ నేరేట్ చేసాడు? అన్నది తెలియాలి. అయితే వైష్ణవ్ కి ఇక్కడ మరో ప్రామిస్ కూడా చేసాడని వినిపిస్తోంది.డైరెక్టర్ గానే కాకుండా సినిమా నిర్మాణంలో కొంత పెట్టుబడి తానే స్వయంగా పెడతానని చెప్పాడుట. మరి ఇదంతా నిజమా? కాదా? అన్నది తేలాలి. నిజమే అయితే కథపై తానెంత కాన్ఫిడెంట్ గా ఉన్నాడు? అన్నది అద్దం పట్టడానికి ఓ సంకేతంగా చెప్పొచ్చు. మరి కొత్త ఏడాదిలో అధికారికంగా కొత్త విషయం ఏదైనా చెబుతాడా? అన్నది చూడాలి. అలాగే మెగా మేనల్లుడు నుంచి అభిమానులు అలాంటి అప్ డేట్ కోసం ఎదురు చూస్తున్నారు ? అన్నది అంతే వాస్తవం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM